సాక్షి 24|7

కర్నూలు

మంగళవారం 2-1-2018

సరికొత్త పలకరింపు

వివరాలు 6లో



జిల్లా కలెక్టర్ సత్యనారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి



ఏదైనా ఆరోగ్య అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు దగ్గరలో ఆస్పత్రి ఉంటే బాగుండేదని చాలా మంది అనుకుంటుంటారు. ఈ క్రమంలోనే పలువురు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు దగ్గరగా నివసిస్తుంటారు. కానీ ఇలా ఉండడం అందరికీ సాధ్యం కాదు. మరీముఖ్యంగా గ్రామీణులకు అసలే వీలు కాదు. ఇలాంటి వారికి ఆరోగ్య అత్యవసర పరిస్థితి వస్తే ఆ దేవుడే దిక్కు.

గ్రామీణ వైద్యం.. దైవాధీనం!

సీహెచ్‌సీలు, పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత

- వైద్యసేవలకు దూరమవుతున్న గ్రామీణులు
- ప్రాథమిక వైద్యమూ అందని దుస్థితి
- సాధారణ ప్రసవాలకు సైతం పెద్దాస్పత్రికి రావాల్సిందే!

కర్నూలు (హాస్పిటల్):

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందని ద్రాక్షలా మారుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నప్పటికీ అందులో వైద్యుల కొరత

మిగతా 2లో

విజిలెన్స్ దాడులు

- గోదాములో నిల్వ ఉంచిన బీటీ పత్తి విత్తనాలు స్వాధీనం
- 55 క్వింటాళ్ల సీజ్



గోదాములో బీటీ పత్తి విత్తనాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

నంద్యాలటౌన్: ఎలాంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా గోదాములో నకిలీ విత్తనాలు నిల్వ చేశారన్న సమాచారంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నంద్యాలలో దాడులు నిర్వహించారు. పట్టణంలోని

మిగతా 2లో

సమస్యలు యథాతథం..

మళ్లీ ఆర్భాటం!

నేటి నుంచి 5వ విడత జన్మభూమి

- 889 పంచాయతీలు, 270 వార్డుల్లో సభలు
- 7న సిద్ధాపురంలో పాల్గొననున్న సీఎం

కర్నూలు(అగ్రికల్చర్):

ఇప్పటివరకు జరిగిన నాలుగు విడతల 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమాల్లో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలకు పరిష్కారం చూపకుండానే ఐదోవిడత కార్యక్రమానికి సిద్ధమయ్యారు. నేటి (మంగళవారం) నుంచి ఈ నెల 11 వరకు జిల్లాలోని 889 గ్రామ పంచాయతీలు, 270 మునిసిపల్ వార్డుల్లో మొత్తంగా 1,159 జన్మభూమి సభలు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన జన్మభూమి సభల్లో వివిధ సమస్యలపై 6,07,949 అర్జీలు వచ్చాయి. ఇందులో 1,748 మినహా అన్నింటినీ పరిష్కరించినట్లు అధికారులు ప్రకటించారు. 99.71 శాతం అర్జీలకు పరిష్కారం చూపినట్లు లెక్కలు చెబుతున్నా.. వాస్తవానికి పది శాతం కూడా లేకపోవడం గమనార్హం. సాక్షాత్తూ సీఎం ఇచ్చిన హామీలకే దిక్కులేదు. గత (నాల్గవ విడత) జన్మభూమిలోనే 1,22,895 అర్జీలు వచ్చాయి. ఇందులో 1,257 మినహా మిగిలినవన్నీ

మిగతా 2లో



కర్నూలులో యువత న్యూఇయర్ జోష్

- న్యూఇయర్ పేరుతో రాత్రంతా మత్తులోనే
- జిల్లాలో భారీగా మద్యం విక్రయాలు
- రూ.21 కోట్ల లిక్కర్ తాగేశారు!

వివరాలు 3లో

సమస్యలు యథాతథం.. మళ్లీ ఆర్భాటం!

▶ మొదటి పేజీ తరువాయి

పరిష్కరించినట్లు చెబుతుండడం శోచనీయం. ఇందులో పౌరసరఫరాల శాఖకు సంబంధించి 31,605, హౌసింగ్‌కు సంబంధించి 14,3476 అర్జీలను ఇంతవరకు పరిష్కరించిన దాఖలాలు లేవు.

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని..

వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ విడత జన్మభూమిని పక్కా టీడీపీ కార్యక్రమంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైపోయింది. ఇందుకోసం మండల, గ్రామ పంచాయతీలకు వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేశారు. మండల స్థాయి కమిటీల సభ్యులు ఉదయం గ్రామాలకు వెళ్లి సీఎం సందేశాన్ని వినిపించడం, కుటుంబ, సామాజిక వికాసంపై అవగాహన కల్పించడం వంటివి చేయాలి. అలాగే పంచాయతీ కమిటీల సభ్యులు పది రోజుల పాటు విధిగా గ్రామాల్లో ఉండాలి. రోజుకో అంశంపై అవగాహన కల్పించాలి. మొదటి రోజు సంక్షేమ పథకాల అమలు గురించి వివరిస్తారు. ఇలా ప్రతి రోజూ సీఎం ప్రసంగాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా విన్పిస్తారు. ప్రతి పంచాయతీకి ఒక మండలస్థాయి అధికారిని స్పెషలాఫీసర్‌గా నియమించారు. నేడు పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి ప్రారంభించనున్నారు. ఈ నెల 7న సిద్దాపురంలో జరిగే సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు.

వ్యతిరేకతను తగ్గించుకునే యత్నం..

ప్రస్తుతం జన్మభూమి కమిటీలదే పెత్తనం. ఇందులో టీడీపీ నేతలు, కార్యకర్తలే సభ్యులుగా ఉండటంతో పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు..ఇలా ఏది కావాలన్నా వారిని ప్రసన్నం చేసుకోవాల్సి వస్తోంది. దీన్ని అవకాశంగా తీసుకొని వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలున్నాయి. అన్ని అర్హతలున్నా పథకాల మంజూరుకు జన్మభూమి కమిటీలు ఆమోదించకపోయి ఉంటే ఈ విడతలో అలాంటి వారిని గుర్తించి కలెక్టర్, నోడల్ అధికారి ద్వారా మంజూరు చేయనున్నారు. జన్మభూమి కమిటీలపై వ్యతిరేకతను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

'జన్మభూమి బహిష్కరిస్తాం'

చిప్పగిరి: నగరడోణ గ్రామంలో ఈ నెల 3న నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని సర్పంచ్ నాగేంద్ర, గ్రామస్తులు ఆదామ్‌సాహెబ్, కుమార్‌రెడ్డి, నెట్టెప్ప, నరసింహులు తెలిపారు. సోమవారం వారు చిప్పగిరిలో విలేకరులతో మాట్లాడారు. దాదాపు 20 రోజులుగా చింతకుంట రిజర్వాయర్ నుంచి గ్రామానికి తాగునీరు సరఫరా గాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అసలు గ్రామం వైపే చూడకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు.

స్టేట్ గెస్ట్ హౌస్ సూపరింటెండెంట్‌గా విద్యాసాగర్

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలులోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం(స్టేట్ గెస్ట్ హౌస్) సూపరింటెండెంటుగా బీవీఎన్ విద్యాసాగర్ నియమితులయ్యారు. ఈయన కర్నూలు మండలం తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్నారు. ఇంతవరకు గెస్ట్‌హౌస్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన రామన్న పదవీ విరమణ చేయడంతో తాత్కాలికంగా కలెక్టర్ ఈ చర్య తీసుకున్నారు.

నేడు రెడ్ల సమైక్య సేవా క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు (అర్బన్): రెడ్ల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీన స్థానిక బళ్లారి చౌరస్తా హోటల్ సూరజ్ గ్రాండ్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం నేత సురేష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, డ్వామా పీడీ డా.సీహెచ్ పుల్లారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మిదేవి హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆషామాషీగా తీసుకోవద్దు

- జన్మభూమిలో రుణాల పంపిణీకి ప్రాధాన్యత
- కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్):

జిల్లాలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆషామాషీగా తీసుకుంటే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలాలు, అర్బన్ ప్రాంతాల్లో మొత్తం 1,159 గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామసభల్లో చంద్రన్న బీమా కింద 1,18,074 మంది విద్యార్థులకు రూ.14 కోట్ల స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేయనున్నామని తెలిపారు. నియోజకవర్గానికి రెండు వేల ప్రకారం పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులకు అక్కడికక్కడే మంజూరు చేసే అధికారం ప్రతి నోడల్ అధికారికి ఇస్తూ వంద ప్రకారం కేటాయించామన్నారు. స్వయంసహాయక సంఘాలకు రూ.25.12 కోట్లు, వడ్డీలేని రుణాల కింద రూ.20.50 కోట్లు, ఉన్నతి పథకం కింద ఎస్సీ, ఎస్టీ, చెంచులకు రూ.8 కోట్లు, స్త్రీ నిధి కింద రూ.7 కోట్ల ప్రకారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దాదాపు 27 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు రూ.230 కోట్ల రుణాల పంపిణీకి 11వ తేదీన మండల స్థాయిలో మెగా రుణమేళాలు నిర్వహిస్తామన్నారు. జన్మభూమి సందర్భంగా గ్రామాల్లో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందుకోసం ప్రతి పంచాయతీకి ఒక పీఈటీ లేదా టీచర్‌ను నియమించామని వెల్లడించారు.


విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

పర్యవేక్షణాధికారుల నియామకం

జన్మభూమి కోసం రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకరు చొప్పున పర్యవేక్షణాధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాలకు జేడీఏ ఉమామహేశ్వరమ్మ, ఆళ్లగడ్డ, బనగానపల్లికి ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి, ఆలూరు, ఆదోనికి పంచాయతీరాజ్ ఎస్‌ఈ సుబ్బరాయుడు, నంద్యాల, పాణ్యంకు నీటిపారుదల శాఖ ఎస్‌ఈ శ్రీరామచంద్రమూర్తి, శ్రీశైలం, నందికొట్కూరుకు కర్నూలు డివిజన్ ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్, పత్తికొండ, డోన్‌కు సర్వే ఏడీ ఝాన్సీరాణి, మంత్రాలయం, ఎమ్మిగనూరుకు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఎస్‌ఈ నాగరాజును పర్యవేక్షణాధికారులుగా నియమించారు.

గ్రామీణ వైద్యం..దైవాధీనం

▶ మొదటి పేజీ తరువాయి

వేధిస్తోంది. చాలాకాలంగా ఇదే దుస్థితి కొనసాగుతోంది. మార్పు తెచ్చేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. జిల్లాలో 87 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ఉన్నాయి. ఇందులో 40 దాకా 24 గంటలూ పని చేసే కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు వెల్దుర్తి, డోన్, ఓర్వకల్లు, పాణ్యం, బనగానపల్లి, కోవెలకుంట్ల, కోడుమూరు, పత్తికొండ, ఆలూరు, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, మిడుతూరు, ఆత్మకూరు, వెలుగోడు, అవుకు, యాళ్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు) నడుస్తున్నాయి. పీహెచ్‌సీలు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉండగా, సీహెచ్‌సీలను రెండేళ్ల క్రితం వైద్య విధాన పరిషత్ పరిధిలోకి తీసుకెళ్లారు. పీహెచ్‌సీల్లో ప్రాథమిక వైద్యం అందించాలి. సీహెచ్‌సీల్లో ప్రాథమిక వైద్యంతో పాటు ప్రసవాలు, సిజేరియన్లు, చిన్నపాటి శస్త్రచికిత్సలు, చిన్నపిల్లలకు వైద్యం కూడా చేయాల్సి ఉంటుంది. అయితే.. 40 శాతం కేంద్రాల్లో ఈ మేరకు సేవలు అందడం లేదు. చాలా చోట్ల వైద్యులు లేక ఆస్పత్రులు వెలవెలబోతున్నాయి. మూడేళ్ల క్రితం ఆరు పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం.. వాటిలో పోస్టులను మాత్రం సృష్టించలేదు. ఉన్న వారితోనే అరకొర వసతుల మధ్య నడుపుతోంది.

భారీగా ఖాళీలు

జిల్లాలో రెండు సివిల్ సర్జన్ పోస్టులకు గాను అన్నీ, 8 సివిల్ సర్జన్ స్పెషలిస్టు పోస్టులకు గాను అన్నీ ఖాళీగా ఉన్నాయి. అలాగే 19 డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులకు గాను 3, పీహెచ్‌సీల్లో 222 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు గాను 48 ఖాళీగా ఉన్నాయి. ఉన్న వారిలోనూ 20 మందికి పైగా పీజీ విద్యను అభ్యసించేందుకు వెళ్లారు. ఆయా పీహెచ్‌సీల్లో వైద్యం అందించే వారే కరువయ్యారు. ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, అవుకు, పాణ్యం, వెలుగోడు, ఆలూరు, మిడుతూరు సీహెచ్‌సీల్లో డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అప్‌గ్రేడ్ అయిన పాణ్యం, యాళ్లూరు, కోవెలకుంట్ల, అవుకు, వెల్దుర్తి, మిడుతూరు సీహెచ్‌సీలలో గైనకాలజిస్టు, చిన్నపిల్లల వైద్యులు, అనస్థీషియన్(మత్తు మందు ఇచ్చే వైద్యులు) పోస్టులు కేటాయించలేదు. దీనికితోడు ప్రతి సీహెచ్‌సీలో ఒక హెడ్‌నర్సు, 6 స్టాఫ్‌నర్సు, ఒక రేడియోగ్రాఫర్, ఒక ఫార్మాసిస్టు, ఒక ల్యాబ్‌టెక్నీషియన్, ఒక మినిస్టీరియల్ స్టాఫ్, ఒక డ్రైవర్, ఒక వాచ్‌మెన్, నలుగురు ఎంఎన్‌వోలు, ఎఫ్‌ఎన్‌వోలు, ఒక డార్క్‌రూమ్ అసిస్టెంట్ పోస్టులు ఉండాలి. ఇందులోనూ సగానికి పైగా ఖాళీగా ఉండటంతో సీహెచ్‌సీలు వెలవెలబోతున్నాయి.

రాత్రి వేళ స్టాఫ్‌నర్సులే దిక్కు

సీహెచ్‌సీలు 24 గంటలూ పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో ప్రసవాలు సైతం చేయాలి. కానీ రాత్రి వేళల్లో స్టాఫ్‌నర్సులు మినహా వైద్యులెవరూ అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలున్నాయి. రాత్రి వేళల్లో ఈ ఆస్పత్రులకు వెళితే గర్భిణులకు నొప్పి తగ్గడానికి ఏదైనా మాత్ర ఇచ్చి.. కర్నూలు, నంద్యాల ప్రభుత్వాస్పత్రులకు పంపిస్తున్నారు. సీహెచ్‌సీలలో ప్రతి నెలా 5 నుంచి 10 ప్రసవాలు మాత్రమే జరుగుతున్నాయి. అవుకులో ఒక్కటీ జరగకపోవడం గమనార్హం.

రాత్రి వేళ కర్నూలుకు వెళ్లమన్నారు



నా కుమార్తె మానికకు మొదటి కాన్పు కోసం గురువారం రాత్రి 12 గంటలకు బేతంచర్ల ప్రభుత్వాస్పత్రికి వెళ్లాం. అక్కడి నర్సులు చూసి అంబులెన్స్‌లో కర్నూలుకు పంపించారు. కర్నూలు పెద్దాస్పత్రిలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. సాధారణ కాన్పు సైతం బేతంచర్లలో చేయలేకపోతే ఎలా?

–మద్దిలేటి, బేతంచర్ల

బెళగల్ వెళితే ఇక్కడికి పంపారు



నా కుమార్తె సునీతకు మొదటి కాన్పు సందర్భంగా ప్రతినెలా కర్నూలు పెద్దాస్పత్రిలోనే పరీక్షలు చేయిస్తున్నాం. బుధవారం ఆమెకు నొప్పులు రావడంతో సి.బెళగల్‌లోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాం. అక్కడి వైద్యులు పరీక్షించి కర్నూలుకు తీసుకెళ్లమన్నారు. బుధవారం రాత్రి కర్నూలు పెద్దాస్పత్రికి చేరుకున్నాం. గురువారం రాత్రి సాధారణ కాన్పు చేశారు.

–మౌలాలి, బ్రాహ్మణదొడ్డి, సి.బెళగల్ మండలం

మార్చి తర్వాత భర్తీ చేస్తామన్నారు

సీహెచ్‌సీల్లో ఉన్న ఖాళీలతో పాటు కొన్ని వైద్యుల పోస్టులను క్రియేట్ చేసి మార్చి తర్వాత భర్తీ చేస్తామని ఉన్నతాధికారులు చెప్పారు. చాలా చోట్ల వైద్యులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల సకాలంలో వైద్యం అందని విషయం నిజమే. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదించాం.

–డాక్టర్ రామకృష్ణారావు, డీసీహెచ్‌ఎస్, వైద్యవిధాన పరిషత్

విజిలెన్స్ దాడులు


▶ మొదటి పేజీ తరువాయి

నూనెపల్లె బ్రిడ్జి వద్ద ఉన్న గోదాముపై సోమవారం రాత్రి దాడులు చేసి.. 83 సంచుల్లో నిల్వ ఉంచిన బీటీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇవి 55క్వింటాళ్లకు పైగా ఉంటాయని, వీటి విలువ రూ.80 లక్షలు ఉంటుందని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో జిల్లా విజిలెన్స్ ఏడీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ గోదాము పట్టణానికి చెందిన ఓబుల పల్లె కొండయ్యకు చెందిందని తెలిపారు. ఇక్కడే ఉన్న మల్లికార్జునరెడ్డి అనే వ్యక్తిని విత్తనాలపై విచారించగా సన్‌రైజ్ ఆగ్రో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందినవని, వీటికి లైసెన్స్ ఉందని చెప్పారన్నారు. కృష్ణా జిల్లా ఒంటివెల మండలంలో వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి సన్‌రైజ్ ఆగ్రోసీడ్స్ కంపెనీ నిర్వహిస్తున్నారన్నారు. కృష్ణా జిల్లాలో మాత్రమే వారికి అనుమతి ఉందన్నారు. అనధికారికంగా పత్తి విత్తనాలను ఇక్కడ ఉంచి, సీజన్‌లో వీటిని ప్యాకింగ్ చేసి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ మేరకు వచ్చిన పక్కా సమాచారంతోనే దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ గోదాములో అనుమతి లేని హెచ్‌టీ పత్తి విత్తనాలు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ విత్తనాలన్నింటినీ శ్యాంపిల్ తీసి ప్రయోగాలకు పంపుతామని, నివేదిక ఆధారంగా కంపెనీపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం సీజ్ చేసిన విత్తనాలన్నింటినీ నంద్యాల వ్యవసాయ అధికారులకు అప్పగిస్తున్నామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు ఉమామహేశ్వర్, రామశివారెడ్డి, పీఏ ఖాన్, ఏడీఏ నర్సిరెడ్డి, ఏఓ అయూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కిక్కే కిక్కు!

న్యూఇయర్ పేరుతో రాత్రంతా మత్తులోనే

- జిల్లాలో భారీగా మద్యం విక్రయాలు
- 4 రోజుల్లోనే రూ. 21 కోట్ల లిక్కర్ అమ్మకం



కర్నూలు :

ఆనందమైనా.. బాధ అయినా మందుబాబులకు మద్యమే నేస్తం. గడుస్తున్న ఏడాదికి బాధతో వీడ్కోలు పలకడం..నూతన ఏడాదికి ఆనందంతో స్వాగతం పలకడం రెండు ఒకేసారి వచ్చాయి. ఇంకేముంది మద్యం ప్రియులు తెగతాగేశారు. సహజంగా నూతన ఏడాది వేడుకలు ఎక్సైజ్ శాఖలో వారం ముందుగానే ప్రారంభమవుతాయి. ఏటా నూతన ఏడాది సందర్భంగా వారం నుంచే వ్యాపారులు భారీగా మద్యాన్ని డిపోల నుంచి కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకుంటారు. గత ఏడాది సైతం మద్యం అమ్మకాలు తారాస్థాయిలో జరిగాయి. 2018 నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మందుబాబులతో మద్యం దుకాణాలు కిటకిటలాడాయి. డిసెంబర్ 31వ తేదీ ఆదివారం కావడం, నూతన సంవత్సర వేడుకలు సోమవారం కావడంతో చాలా మంది ఉద్యోగులకు సెలవులు వచ్చాయి. మందుబాబులకు రెండు రోజులు కలిసిరావడంతో తాగుడకు హద్దే లేకుండా పోయింది.

సీసాలకు సీసాలు ఖాళీ...:

నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్నామన్న ఆనందంతో మద్యం మత్తులో మునిగి తేలారు. జిల్లాలో 204 మద్యం దుకాణాలు, 36 బార్లున్నాయి. 2000కుపైగా బెల్టుషాపులున్నాయి. సాధారణ రోజుల్లో మద్యం దుకాణాల్లో రోజుకు రూ. లక్ష వరకు అమ్మకాలు చేస్తే ఇలాంటి సమయంలో రెండు లక్షల రూపాయలకు పైనే అమ్మకాలు జరిగాయి.

ఏటా పెరుగుతున్న మద్యం అమ్మకాలు..:

మద్యం అమ్మకాలతో ప్రభుత్వానికి జిల్లా నుంచి భారీ ఆదాయమే లభిస్తోంది. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులున్నప్పటికీ మద్యం ప్రియులు.. వ్యాపారుల అంచనాలను పటాపంచలు చేశారు. గత ఏడాది డిసెంబర్‌లో రూ.72.22 కోట్ల మద్యం కొనుగోలు జరగగా, ఈ ఏడాది 93.40 కోట్ల మద్యాన్ని వ్యాపారులు ఐఎంఎల్ డిపోల నుంచి కొనుగోలు చేశారు. గత నాలుగు రోజుల్లోనే రూ.21 కోట్ల మద్యం కొనుగోలు చేసి విక్రయాలు జరిపారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునా 29వ తేదీ వరకు రేషన్ విధానాన్ని అమలు చేశారు. ఆ తరువాత 29వ తేదీ రూ.2.64 కోట్లు, 30వ తేదీ రూ.6.11 కోట్లు, 31వ తేదీ రూ.6.18 కోట్లు, 1వ తేదీ రూ.5.03 కోట్ల మద్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేసి విక్రయాలు జరిపారు.



27,940 కొత్త రేషన్ కార్డులు

- అత్యధికంగా ఆదోనికి 2,875 కార్డులు
- అతి తక్కువగా రుద్రవరం, సంజామలకు..

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాకు 27,940 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయి. 2వతేదీ నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. రేషన్‌కార్డుల కోసం 42 వేల దరఖాస్తులు వచ్చాయి. అయితే దరఖాస్తులన్నీ తహసీల్దార్లు, కర్నూలు అర్బన్ ఏఎస్‌ఓ లాగిన్‌కు వెళ్లాయి. ఇందులో 30 వేల దరఖాస్తులపై మాత్రమే విచారణ జరిపి జేసీ లాగిన్‌కు పంపారు. వీటిని ప్రభుత్వానికి పంపగా మరోసారి విచారించాలని ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు అందాయి. విచారణ అనంతరం 27,940 దరఖాస్తులకు ఆమోదం లభించింది. ఇందులో 2,875 కార్డులతో ఆదోని మండలం టాప్ లిస్టులో ఉండగా 32, 35 కార్డులతో రుద్రవరం, సంజామల మండలాలు లీస్ట్ స్థానంలో ఉండిపోయాయి. కర్నూలు అర్బన్‌కు 2,856, డోన్ మండలానికి 1,436, కోసిగి 1,321, వెల్దుర్తి 1,151, గోనెగండ్ల 1,002, అవుకు 62, పగిడ్యాల మండలానికి 63 ప్రకారం రేషన్ కార్డులు మంజూరయ్యాయి. కార్డులను జిల్లాలోనే ముద్రించి జన్మభూమి గ్రామసభల్లో పంపిణీ చేస్తామని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి సుబ్రమణ్యం తెలిపారు.

రేపు సావిత్రిబాయి పూలే జయంతి

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వేడుకలు


సావిత్రిబాయి పూలే

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రీ, ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కర్నూలు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు వేడుకలు నిర్వహిస్తామని పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయాచారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 1831 జనవరి మూడో తేదీన జన్మించిన సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాలవారికి ముఖ్యంగామహిళలకు విద్యను పంచారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య హాజరుకానున్నట్లు చెప్పారు.

చెన్నంపల్లి కోటకు సందర్శకుల తాకిడి



తుగ్గలి: గుప్త నిధులున్నాయన్న ప్రచారం, తవ్వకాలు సాగిస్తున్న నేపథ్యంలో చెన్నంపల్లి కోటకు సందర్శకుల తాకిడి పెరిగిపోయింది. 20 రోజులుగా వివిధ పత్రికలు, చానళ్లలో కోటలో తవ్వకాలపై ప్రసారాలు వచ్చాయి. ఈ క్రమంలో సోమవారం జనవరి ఫస్ట్ కావడంతో గుత్తి, పత్తికొండ ప్రాంతాలకు చెందిన పలువురు ఉద్యోగులు, మహిళలు కుటుంబీకులతో సహా కోట సందర్శనకు వచ్చారు. కోటలోని బురుజులు, ఊరువాకిలి, బావులు, కింది ప్రాంతంలో ఉన్న దర్గాను సందర్శించారు. గుప్తనిధుల కోసం పురాతన కోటలో చేపట్టిన తవ్వకాల ప్రాంతంలో కూడా కలియదిరిగారు. దీంతో ఆ ప్రాంతమంతా సందర్శకులతో నిండిపోయింది.

నేడు ప్రయివేటు క్లినిక్‌లు బంద్

కర్నూలు(హాస్పిటల్): కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ యాక్షన్ కమిటీ (ఢిల్లీ) పిలుపు మేరకు వైద్యులు ఈ నెల 2న చీకటి దినంగా పాటిస్తున్నారు. మంగళవారం క్లినిక్‌లబంద్ పాటిస్తున్నట్లు ఐఎంఏ కర్నూలు శాఖ కార్యదర్శి డాక్టర్ సి. మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లోపతి వైద్యులందరూ మంగళవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్లినిక్‌లు మూసేయాలని ఆయన కోరారు. అత్యవసర చికిత్స, క్రిటికల్ కేర్ చికిత్సకు మాత్రం మినహాయింపు ఉందన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటైతే వైద్య కళాశాలల స్థాపనకు అనుమతులు అవసరం లేదని, ఇష్టానుసారంగా యూజీ, పీజీ సీట్లు పెంచుకునేందుకు యాజమాన్యాలకు వీలుంటుందన్నారు. 60 శాతం సీట్లు అమ్ముకోవచ్చని, దీంతో పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు అందని ద్రాక్షగా మిగిలిపోతాయన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్‌లో ఐదు రాష్ట్రాలకు తప్ప వైద్య విశ్వవిద్యాలయాలకు కూడా ప్రాతినిధ్యం లేదన్నారు. విదేశీ వైద్యులు, విదేశాల్లో చదువుకున్న వారికి పరీక్షలు లేకుండా ప్రాక్టీస్‌కు అనుమతి లభిస్తుందన్నారు. ఇలాంటి అనర్థాలున్న కారణంగా బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు మల్లికార్జున్ తెలిపారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

- ఇరవై రోజులైనా రిలీవ్ కాని పంచాయతీ కార్యదర్శులు
- ఎంపీడీఓలపై రాజకీయ ఒత్తిళ్లు

కర్నూలు(అర్బన్): క్షేత్రస్థాయిలో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలకు కూడా బ్రేక్ పడుతోంది. బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ తీసుకుంటున్న నిర్ణయాలు మండల స్థాయిలో అమలు కావడం లేదు. జిల్లాను ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఓడీఎఫ్‌గా ప్రకటింపజేసే ప్రక్రియలో భాగంగా కలెక్టర్ ప్రతి వారం ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలు నిర్వహిస్తున్నారు. పలువురు ఎంపీడీఓలు తమ మండలాల్లో తగినంత మంది పంచాయతీ కార్యదర్శులు లేని కారణంగా లక్ష్య సాధనలో వెనుకబడి పోతున్నామన్న ఆందోళన నేపథ్యంలో కలెక్టర్.. కార్యదర్శుల సర్దుబాటు చర్యలు తీసుకున్నారు. ఎక్కువ మంది ఉన్న మండలాల నుంచి పలువురిని ఇతర మండలాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే గత ఏడాది డిసెంబర్ 6న కర్నూలు, కల్లూరు తదితర మండలాల నుంచి 12 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. అయితే ప్రస్తుతం బదిలీలు లేని కారణంగా డిప్యూటేషన్‌పై పంపాలంటూ 13వ తేదీన మరోసారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు 12 మందిలో ఐదుగురు జాయిన్ అయిపోయారు. ఇద్దరు అదే మండలంలో ఉన్న కారణంగా ఇద్దరి ఉత్తర్వులు రద్దయ్యాయి. మిగిలిన ఐదుగురు కేటాయించిన మండలాల్లో జాయిన్ కాకుండా ఎంపీడీఓలపై రాజకీయంగా ఒత్తిడి తెస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన ఎంపీడీఓలు వారిని రిలీవ్ చేయకుండా ఉండడంతో పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు.

వారు వీరే..

కర్నూలు మండలం ఎదురూరు కార్యదర్శి ప్రమీలారాణి కౌతాళం మండలం హాల్వికి, నిడ్జూరు కార్యదర్శి అబ్దుల్‌రషీద్ కౌతాళం మండలం ఎరిగేరికి, నందనపల్లె కార్యదర్శి గోవిందు కొలిగిగుండ్ల మండలం చింతాలయపల్లెకు డిప్యూటేషన్‌పై వెళ్లాల్సి ఉంది. కల్లూరు మండలం తడకనపల్లె కార్యదర్శి హేమంత్‌కుమార్‌రెడ్డి కొలిమిగుండ్ల మండలం గొరివిమానుపల్లెకు, పెద్దపాడు కార్యదర్శి ఎంవీ భాస్కర్‌రెడ్డి కౌతాళం మండలం కుంటనహాల్‌కు నియమితులయ్యారు. వీరు రాజకీయ పలుకుబడితో రిలీవ్ కాకుండా ఎంపీడీఓలపై ఒత్తిడి తెస్తూ పాతస్థానాల్లోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. కొలిమిగుండ్ల మండలంలో 18 పంచాయతీలుండగా ముగ్గురు, కౌతాళం మండలంలో 23 పంచాయతీలకు నలుగురు మాత్రమే కార్యదర్శులున్న కారణంగా ఆ మండలాలకు ఇతర మండలాల నుంచి కలెక్టర్ డిప్యూటేషన్‌పై నియమించాల్సి వచ్చింది.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ సంస్కృతి | మంగళ రైల్వే | బుధ ప్రజావసరాలు | గురు మనకోసం | శుక్ర లైఫ్ స్టైల్ | శని షాపింగ్ | ఆది రవాణా

కర్నూలు రైల్వే సమాచారం

కర్నూలు మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల వివరాలు...

డోన్ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17603	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–యశ్వంతపూర్)	00.50	00.52
19301	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(ఇండోర్–యశ్వంతపూర్) మంగళవారం	02.23	02.25
15023	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(గోరఖ్‌పూర్–యశ్వంత్‌పూర్) గురువారం	02.23	02.25
12976	మైసూర్ ఎక్స్‌ప్రెస్(జైపూర్–మైసూర్)బుధ, శుక్ర వారాలు	03.41	03.43
12252	వైనగంగ ఎక్స్‌ప్రెస్(కోర్బా–యశ్వంత్‌పూర్) సోమ, శుక్ర వారాలు	05.45	05.47
12194	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(జబల్‌పూర్–యశ్వంత్‌పూర్) ఆదివారం	05.45	05.47
16004	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (నాగర్‌సోల్–చెన్నై సెంట్రల్) మంగళవారం	05.45	05.47
22684	లక్నో ఎక్స్‌ప్రెస్ (లక్నో–యశ్వంతపూర్) శనివారం	07.03	07.05
57467	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	08.10
57623	ప్యాసింజర్ (కాచిగూడ–గుంటూరు)	09.55	10.00
17615	మధురై ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మధురై) శనివారం	10.14	10.16
17606	మంగళూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మంగళూర్) మంగళ, శుక్రవారాలు	10.14	10.16
22120	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (కాచిగూడ– తిరుపతి) బుధ, శనివారాలు	11.00	11.02
12650	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్ (నిజాముద్దీన్–యశ్వంతపూర్) ఆది, సోమ, మంగళ, బుధ, శుక్ర	11.05	11.07
17023	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్–కర్నూలు)	12.30	–
12708	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–తిరుపతి)సోమ, గురు, శనివారాలు	13.34	13.36
57425	ప్యాసింజర్ (కాచిగూడ–గుంతకల్)	15.33	15.35
12648	కొంగు ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–కోయంబత్తూర్) గురువారం	16.08	16.10
77696	ప్యాసింజరు (కర్నూలు సిటీ–నంద్యాల) ఆది, సోమ, గురు, శుక్ర, శనివారాలు	–	17.30
16570	యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–యశ్వంతపూర్) మంగళ, గురు, శనివారాలు	18.30	18.32
57469	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	18.50
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–నాగర్‌కోయిల్) బుధవారం	19.33	19.35
17652	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–చెన్నై)	20.08	20.10
57305	ప్యాసింజర్(కాచిగూడ–గుంటూరు)	20.28	20.30
17223	హంద్రీ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాదు–కర్నూలు సిటీ)	21.35	–
16734	రామేశ్వరం ఎక్స్‌ప్రెస్(ఓఖా–రామేశ్వరం) బుధవారం	21.50	21.52
12766	తిరుపతి ఎక్స్‌ప్రెస్(అమరావతి–తిరుపతి) సోమ, గురువారాలు	21.50	21.52
12770	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(సికింద్రాబాద్–తిరుపతి) మంగళ, శుక్రవారాలు	21.50	21.52
12785	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–బెంగుళూరు సిటీ)	22.38	22.40
57435	ప్యాసింజర్(కాచిగూడ–కర్నూలు)	23.45	–
12797	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–చిత్తూరు)	23.46	23.48

హైదరాబాదు వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17604	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కాచిగూడ)	00.37	00.39
12786	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు సిటీ–కాచిగూడ)	01.38	01.40
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్(చిత్తూరు– కాచిగూడ)	02.06	02.08
17651	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(చెనై ఎగ్మోర్–కాచిగూడ)	03.33	03.35
57306	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	03.55	03.57
12649	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్(యశ్వంతపూర్–నిజాముద్దీన్) ఆది, సోమ, మంగళ, గురు, శని	04.25	04.27
17224	హంద్రీ ఎక్స్‌ప్రెస్(కర్నూలు సిటీ–సికింద్రాబాదు)	–	05.30
15024	గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–గోరఖ్‌పూర్) శుక్రవారం	06.33	06.35
12647	కొంగు ఎక్స్‌ప్రెస్(కోయంబత్తూర్–నిజామొద్దీన్) సోమవారం	06.33	06.35
12251	వైనగంగ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కోర్బా)బుధ, శని వారాలు	06.33	06.35
22683	లక్నో ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–లక్నో) మంగళవారం	06.33	06.35
57436	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–కాచిగూడ)	–	07.05
57570	ప్యాసింజరు (గుంతకల్లు – కర్నూలు సిటీ)	07.30	–
57426	ప్యాసింజర్(గుంతకల్–కాచిగూడ)	08.38	08.40
17616	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(మధురై–కాచిగూడ) సోమవారం	09.23	09.25
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(నాగర్‌కోయిల్–కాచిగూడ) బుధవారం	09.23	09.25
77695	ప్యాసింజరు (నంద్యాల–కర్నూలు సిటీ) ఆది, సోమ, మంగళ, శుక్ర, శనివారాలు	10.20	–
22119	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (తిరుపతి– కాచిగూడ) గురు, ఆదివారాలు	13.02	13.04
12707	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి–నిజామొద్దీన్)సోమ,బుధ,శుక్ర వారాలు	13.02	13.04
17024	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (కర్నూలు సిటీ– సికింద్రాబాద్)	–	15.00
57624	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	15.30	15.35
57468	ప్యాసింజర్(డోన్–కర్నూలు సిటీ)	18.30	–
16003	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (చెన్నై సెంట్రల్–నాగర్‌సోల్ (షిరిడీ) ఆదివారం	19.09	19.10
16733	ఓఖా ఎక్స్‌ప్రెస్(రామేశ్వరం–ఓఖా) శనివారం	19.09	19.10
19302	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–ఇండోర్)మంగళవారం	21.52	21.54
12975	జైపూర్ ఎక్స్‌ప్రెస్(మైసూర్–జైపూర్)గురు, శనివారము	21.52	21.54
17605	మంగళూరు ఎక్స్‌ప్రెస్(మంగళూరు–కాచిగూడ) గురు, ఆదివారం	22.30	22.32
16567	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(యశ్వంగపూర్–కాచిగూడ) సోమ, బుధ, శుక్రవారాలు	22.30	22.32
12765	అమరావతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి– అమరావతి)మంగళ, శనివారాలు	23.50	23.52
12769	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(తిరుపతి–సికింద్రాబాద్) శుక్ర, సోమవారాలు	23.50	23.52
12193	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–జబల్‌పూర్) ఆదివారం	23.50	23.52

రైళ్ల రిజర్వేషన్ సమాచారం వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 139/1345.రైల్వే లకు సంబంధించిన పూర్తి సమాచారానికి www.indianrailways.com, www.southcentralrailway.com వెబ్‌సైట్లను చూడండి. **రైల్వే ఎంక్వైరీ – 08518–220110.** **ఇ–టిక్కెట్ పొందడం ఇలా..** రైల్వే వెబ్‌సైట్ http://www.irctc.co.in ను ఓపెన్‌చేయండి. • పేరు, పాస్‌వర్డ్, ఎంటర్‌చేసి లాగిన్ అవ్వండి. • అప్లికేషన్‌లో మరోసారి పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి పూర్తి అడ్రస్‌తో సబ్‌మిట్ అన్న చోట క్లిక్ చేయండి. • 'ప్లాన్ మై ట్రావెల్ అండ్ టిక్కెట్స్' కాలమ్‌ను పూర్తి చే యండి. ఈ కాలమ్ లో రూట్స్, ట్రైన్, బెర్తు, టిక్కెట్ ధర తెలుసుకొని పూర్తి చేయాలి. • టిక్కెట్‌కు డబ్బులు చెల్లించడానికి మేకింగ్ పేమెంట్ వద్ద క్లిక్ చేయాలి. • మీ డెబిట్ కార్డు ఉన్న బ్యాంక్ కాలమ్‌ను క్లిక్ చేసి టిక్కెట్ బుక్ చేసుకోండి. • ఇ–టిక్కెట్ బుక్ చేసే వారు రూ.20 యూజర్ ఛార్జీ చెల్లించాలి. • ఇ–టిక్కెట్ బుకింగ్‌కు ఫోటో ఐడెంటిటీ కార్డు వివరాలు తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	చంద్రశేఖర్
14	జనరల్ సర్జరీ	మోహన్‌లాల్‌నాయక్
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	ఇందిర
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రమాదేవి
27	చెవి, ముక్కు,గొంతు(ఈఎన్‌టీ)	భానుమూర్తి
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాధులు)	శ్రీనివాసులు
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	ఎండోక్రైనాలజి(థైరాయిడ్,షుగర్)	పి. శ్రీనివాసులు
11.	కార్డియాలజి(గుండెజబ్బులు)	పి. చంద్రశేఖర్
24.	పీడియాట్రిక్ సర్జరీ(చిన్నపిల్లల శస్త్రచికిత్సలు)	వీరాస్వామి
26.	యురాలజి(మూత్రాశయవ్యాధులు)	సీతారామయ్య

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 1952	రూ. 4251
పొద్దుతిరుగుడు	రూ. 2759	రూ. 2951
ఆముదం	రూ. 3780	రూ. 4016
వాము	రూ. 3400	రూ. 10680
ఉల్లి	రూ. 1410	రూ. 3320
వట్టి మిర్చి	రూ. 1550	రూ. 8550
శనగలు	రూ. 4060	రూ. 4151
కందులు	రూ. 4029	రూ. 4355
మొక్కజొన్న	రూ. 1150	రూ. 1232

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
పత్తి	రూ.3689	రూ.5455
వేరుశనగ	రూ.2189	రూ.4092
పొద్దుతిరుగుడు	రూ.2781	రూ.2901
ఆముదాలు	రూ.3450	రూ.4032

ఫోన్: 08512–252620

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ: అష్టదళపాదపద్మారాధన

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

కర్నూలు / గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
31.8°/13.8° 32.1°/20.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో




మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

సాక్షి
మన కర్నూలు
5
కర్నూలు | మంగళవారం | జనవరి | 2 | 2018
రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్ఆర్‌సర్కిల్) - 88011 83099



ఎస్‌బీఐ ఏటీఎం ప్రారంభం



కల్లూరు: స్థానిక చెన్నమ్మ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఏటీఎంను సోమవారం.. అగ్రసేని చిట్స్ అధినేత బీకే సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటీఎం కేంద్రంలో ఒక మిషన్ ఉండగా ప్రస్తుతం మరో మిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్ట్‌ల పంపిణీ

కర్నూలు(అగ్రికల్చర్): క్రీడాకారులకు సోమవారం తన చాంబరులో డీసీసీబీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి... టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 7వరకు శ్రీకాకుళంలో స్పోర్ట్స్ మీట్ జరుగుతోందని, జిల్లా నుంచి 74 మంది మాస్టర్ట్ అథ్లెటిక్స్ పాల్గొంటున్నారన్నారు. వీరికి డీసీసీబీ లోగోతో ఉన్న టీ షర్ట్‌లు పంపిణీ చేశామన్నారు. సీఈఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

కర్నూలు(హాస్పిటల్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హోమ్ ఆఫ్ హోప్ అనాథ పిల్లల ఆశ్రమంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నూతన సంవత్సర ఆరంభంలో అనాథ పిల్లల మధ్య గడపడటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు.

శుభ సందర్భాల్లో సామాజిక సేవ

కర్నూలు (ఓల్డ్‌సిటీ): శుభ సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు



దుస్తులు పంపిణీ చేస్తున్న హఫీజ్ ఖాన్

చేయడం ఉత్తమమని వైఎస్ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హఫీజ్ ఖాన్ అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకురాలు సఫియా ఖాతూన్ హోప్ ఆర్ఫనేజ్‌లో అనాథ పిల్లల మధ్య కేక్ కట్‌చేసి, వారికి దుస్తులు సమకూర్చారు. కార్యక్రమానికి అతిథిగా హఫీజ్ ఖాన్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యే 5 వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక నగరపాలకలోని కౌన్సిల్ హాలులో జన్మభూమి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్ పాండు రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణమూర్తి, మెప్మా పీడీ రామాంజనేయులు పాల్గొన్నారు.

పింఛన్ల మంజూరులో అన్యాయం

- కలెక్టర్‌కు విన్నవించిన బీజేపీ నాయకులు



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కర్నూలు (టౌన్): వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల పింఛన్ల మంజూరులో నగరపాలక సంస్థకు తీవ్ర అన్యాయం జరిగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగస్వామి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు మంజూరు చేసిందన్నారు. అయితే కర్నూలు కార్పొరేషన్‌లో కర్నూలుతో పాటు పాణ్యం, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారన్నారు. దామాషా ప్రకారం 6 వేల పింఛన్ల స్థానంలో కనీసం 4 వేలు మంజూరు చేయాలని తెలిపారు.

కె.యి ప్రభాకర్‌కు సన్మానం

ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కె.యి. ప్రభాకర్‌ను సోమవారం బీజేపీకి చెందిన నాయకులు నాగరాజు, చల్లాదామోదర్‌రెడ్డి, మధుసూధన్‌రావు, గోపాల్‌లు కలిసి సన్మానించారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గోకారి ఉరుసును ఘనంగా నిర్వహిస్తాం

- ఏఐఎఫ్‌ఎండబ్ల్యూఎస్ ప్రెసిడెంట్ ప్రిన్స్ జహీర్ అహ్మద్‌ఖాన్ సూర్



జహీర్ అహ్మద్‌ఖాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బి. తాండ్రపాడు గ్రామస్తులు

కల్లూరు (రూరల్): బి. తాండ్రపాడులోని గోకారి సాహెబ్ ఉరుసును ఘనంగా నిర్వహిస్తామని ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ మైనార్టీస్ అండ్ వీకర్‌సెక్షన్స్ ప్రెసిడెంట్ ప్రిన్స్ జహీర్ అహ్మద్ ఖాన్‌సూరీ అన్నారు. సోమవారం ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ మైనార్టీస్ కార్యాలయంలో బి. తాండ్రపాడు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బి తాండ్రపాడు గ్రామస్తులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు సందర్భంగా ఎద్దుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. సమావేశంలో బి. తాండ్రపాడు గ్రామస్తులు ముల్లా షేక్షావలి, ఖాజాహుస్సేన్, హుస్సేన్‌సాహెబ్, రహమత్‌మియ్యా, ఖలీల్‌బాష, జి.రామకృష్ణ, వెంకటేశ్వర్లు, మునిస్వామి పాల్గొన్నారు.

డీఐ అబిద్ అలీకి ఉత్తమ సేవ అవార్డు

కర్నూలు(హాస్పిటల్): ఔషధ నియంత్రణ శాఖ కర్నూలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అబిద్ అలీకి బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డు లభించింది. ఇటీవల గుంటూరులో జరిగిన ఔషధ నియంత్రణ శాఖ సమీక్షా సమావేశంలో ఆ శాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ రవిశంకర్ అయ్యర్, ఫార్మా ఎక్సెల్ ప్రెసిడెంట్ ఉదయ్‌భాస్కర్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో 8 కేసులను ఛేదించి రూ.50లక్షల విలువైన మందులను స్వాధీనం చేసుకోవడం, ఆరు రకాల నాసీరక ఔషధాలను గుర్తించి కేసులు నమోదు చేయడం, పలు రకాల కేసుల్లో విచారణ చేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఆయనకు ఈ అవార్డు అందజేశారు. ఈ నేపథ్యంలో సోమవారం అబిద్ అలిని నగరంలోని కెమిస్ట్‌లు, డ్రగ్గిస్ట్‌లు కలిసి అభినందించారు.



అబిద్ అలీకి అవార్డు అందజేస్తున్న ఉన్నతాధికారులు

రాము హార్ట్ కేర్ క్లినిక్ ప్రారంభం

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన రాము హార్ట్ కేర్ క్లినిక్‌ను సోమవారం బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేత, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఒ. రాము పక్కిర మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యసేవలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కర్నూలు ఏఎస్‌డబ్ల్యు ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, సంక్షేమ హాస్టల్ వార్డెన్లు బాబు, మద్దిలేటి, రామచంద్రారెడ్డి, శ్రీరామచంద్రుడు, జి . రాముడు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్‌ఆర్‌సీపీదే గెలుపు

- పీఏసీ చైర్మన్, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



బేతంచెర్లలో కేక్ కట్ చేస్తున్న పీఏసీ చైర్మన్ బుగ్గన

బేతంచెర్ల: సాధారణ ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే గెలుపునని పీఏసీ చైర్మన్, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో పార్టీనాయకులు, అభిమానుల సమక్షంలో కేకు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎంపీపీ గజ్జి కిట్టమ్మ, వైస్ ఎంపీపీ మునేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ బొద్దుల రోజమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు బుగ్గన నాగభూషణం రెడ్డి , నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ ఈ ఏడాది పార్టీ కార్యకర్తలు, అభిమానులకు మంచి జరగాలని అకాంక్షించారు. పార్టీ నాయకులు మూర్తుజావలి, లక్ష్మీరెడ్డి, వైస్ ఖాజ, బాబుల్‌రెడ్డి, సురేంద్రనాథరెడ్డి, ఇబ్రహీం, రాజేంద్రనాథ్‌రెడ్డి, మల్దీరెడ్డి, మురళీకృష్ణ, నాగేశ్వరరావు, గోపాల్‌రెడ్డి, చందురెడ్డి, చింతల నాగిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ మస్తాన్, ఆర్ఎస్ రంగాపురం నాయకులు యమాసాని మహేశ్వర్‌రెడ్డి, గుమ్మగాలరాజు, ముద్దుస్వామి, బలరాముడు, లక్ష్మీకాంతారెడ్డి పాల్గొన్నారు.



నందికొట్కూరులో ఎమ్మెల్యే ఐజయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రభుత్వాధికారులు



ఆళ్లగడ్డలో..ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

- నూతన సంవత్సర శుభాకాంక్షల్లో కొత్త ఒరవడి
- బొకేలకు బదులు మొక్కలు అందజేత
- జిల్లాను ఉన్నత స్థానంలో నిలుపుదాం
- ఉద్యోగులకు కలెక్టర్ పిలుపు



ఎస్పీకి పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ

సరికొత్త పలకరింపు

నూతన సంవత్సర వేడుకల్లో ఈ సారి కొత్త ఒరవడి కనిపించింది. ఎప్పుడూ లేని విధంగా పూలబొకేలకు బదులు చాలా మంది బంధుమిత్రులు, అధికారులకు వివిధ రకాల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనవిజ్ఞాన వేదిక కలెక్టరేట్ బయట ప్రత్యేకంగా మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ గ్రీటింగ్ సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. కలెక్టర్ క్యాంపు కార్యాలయం, వివిధ రాజకీయపార్టీల ఆఫీసులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల ఇళ్ల వద్ద న్యూ ఇయర్ సందడి కనిపించింది.

కర్నూలు అగ్రికల్చర్ : అందరం కలసి కట్టుగా పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలుపుదామని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. 2018 నూతన నూతన సంవత్సర వేడుకలు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సారి బొకేలు, పుష్పగుచ్ఛాలు కాకుండా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలు కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులకు మొక్కలతో శుభాకాంక్షలు తెలపడం విశేషం. వివిధ ఉద్యోగ సంఘాల నేతలు కలెక్టర్ ద్వారా క్యాలెండర్లు ఆవిష్కరించారు. నూతన సంవత్సర కేకులను కలెక్టర్ చేత కట్ చేయించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారికి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా జడ్జి నిరుపమ, ఎస్పీ గోపీనాథ్‌జట్టి, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జేసీ–2 రామస్వామి, జిల్లా రెవెన్యూ అధికారి శశిదేవి, జెడ్పీ సీఈఓ ఈశ్వర్, డ్వామా పీడీ పుల్లారెడ్డి, సీపీఓ ఆనంద్ నాయక్, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ సుదర్శన్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, ట్రెజరీ డీడీ శివఅర్జున్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ హరినాథరెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్యామల జ్యోతి, డీఎంహెచ్ఓ డాక్టర్ నరసింహులు, మెడికల్ కాలేజీ ప్రిన్స్‌పాల్ డాక్టర్



కలెక్టర్ సత్యనారాయణకు మొక్క అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ–2 రామస్వామి

రాంప్రసాద్, విద్యుత్ ఎస్ఈ భార్గవరాముడు , శ్రీశైలం ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరెడ్డి, ఆర్డీఓలు హుసేన్‌సాహెబ్, రాంసుందర్‌రెడ్డి, ఓబులేసు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి వెంకటనారాయణ, మిగిలిన శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు వచ్చి కలెక్టర్‌కు మొక్కలు, బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దంపతులను వివిధ శాఖల అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు



వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న బీవై రామయ్య

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకు మేలు జరిగేలా పోరాటాలు చేద్దామని వైఎస్ఆర్‌సీపీ కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వారు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్త సంవత్సరంలో రైతులకు గిట్టుబాటు ధరలు, తక్కువ ధరలకు ఎరువులు, మందుల లభించేలా ఆందోళనలు నిర్వహిస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా ఇంతవరకు పేదలకు ఒక్క ఇళ్లు ఇచ్చి కట్టించిన దాఖలాలు లేదన్నారు. పెన్షన్లు, రేషన్ కార్డుల మంజూరు పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాల ముఖ్యంగా రైతుల సమస్యలపై వైఎస్ఆర్‌సీపీ ఉద్యమించనున్నట్లు తెలిపారు. నాయకులు ధనుంజయాచారి, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు పూలదండవేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



నంద్యాలలో.. శిల్పా మోహన్‌రెడ్డికి గజమాల వేస్తున్న అభిమానులు

నిట్రవట్టిని వణికిస్తున్న చికున్‌గున్యా

– గ్రామంలో 80 మందికి పైగా బాధితులు – పట్టించుకోని వైద్యాధికారులు



గున్యాతో అస్వస్థతకు గురైన దుర్గమ్మ, మదగమ్మ

హాలహర్వి: మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామాన్ని చికున్‌గున్యా వ్యాధి వణికిస్తోంది. దాదాపు పది రోజుల నుంచి గ్రామంలో ఈ వ్యాధితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దుర్గమ్మ, ఈరమ్మ, మదుగమ్మ, రామన్న, వన్నూరమ్మ, గాదిలింగ, వన్నూరు, లక్ష్మి తదితరులతోపాటు 72 మంది ఒళ్లు, కాళ్ల నొప్పులతో మంచం పట్టారు. వైద్యాధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కొందరు చికిత్స కోసం ఆదోని, ఆలూరు ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించారు. గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో విషజ్వరాలు ప్రబలుతున్నట్లు తెలుస్తోంది.

టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ


– కౌన్సిలర్‌తోపాటు ఐదుగురికి గాయాలు

నంద్యాలటౌన్: బ్యానర్లు కట్టే విషయమై పట్టణంలోని 24వ వార్డు దేవనగర్‌లోని ఆదివారం అర్ధరాత్రి టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో కౌన్సిలర్ దిలీప్‌కుమార్‌తో పాటు అఖిలేష్‌కుమార్, రాంపుల్లయ్య, మాధవ, రాజశేఖర్, శివశంకర్‌లకు రక్తగాయాలయ్యాయి. త్రీటౌన్ సీఐ దేవేంద్రకుమార్ తెలిపిన వివరాల మేరకు..దేవనగర్‌లోని మున్సిపల్ పాఠశాల వద్ద కౌన్సిలర్ అనుచరులు బ్యానర్లు కడుతుండగా అదే వర్గానికి చెందిన మధు, శివరాజ్, మల్లికార్జున, సుబ్బరాయుడు, నాగరాజు, శివరామకృష్ణ, సుబ్బారావులు అడ్డుకున్నారు. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. కౌన్సిలర్‌తో పాటు మరో ఐదుగురిని కులం పేరుతో దూషిస్తూ బ్యానర్లు కట్టకుండా కత్తులు, కట్టెలతో కొట్టారని బాధితుల ఫిర్యాదు మేరకు ఏడుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

శ్రీ మఠంలో భక్తుల సందడి



క్యూలో భక్తుల రద్దీ



ప్రత్యేక అలంకరణలో రాఘవేంద్రస్వామి మూలబృందావనం

మంత్రాలయం రూరల్: శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. తెల్లవారుజాము నుంచి శ్రీ మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థుల ఆశీస్సులతో రాఘవేంద్రస్వామి మూలబృందావనానికి నిర్మల్యవిసర్జన, క్షీరా, ఫల, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి బృందావన ప్రతిమను బంగారు పల్లకిలో ఉంచి ఊరేగించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, తర్వాత శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీ మఠం అధికారులు ప్రత్యేక క్యూలు, పరిమళ ప్రసాదం కౌంటర్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ గిరిధర్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతాచార్, అసిస్టెంట్ పీఆర్వో వ్యాసరాజాచార్, రాఘవేంద్రరావు తదితరులు ఉన్నారు.

రక్తమోడిన రహదారులు

• వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

నూతన సంవత్సరం ప్రారంభమైన వేళ సోమవారం.. ప్రమాదాలతో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు చోట్ల ఆరుగురు మృత్యువాత పడ్డారు. అతివేగం..అజాగ్రత్త..రోడ్డు నియమాలు పాటించకపోవడం ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు విగతజీవులుగా మారడంతో ఆయా కుటుంబాలకు తీరని శోకం మిగిలింది.


జేసీబీని ఢీకొన్న కారు


మృతులు ప్రవీణ్ గౌడ్, నందు

• దైవదర్శనానికి వెళ్లి వస్తూ..

• రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి
• మృతులు తెలంగాణ వాసులు

శిరివెళ్ల: దైవదర్శనార్థం తిరుమలకు వెళ్లి తిరిగి వస్తూ ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఒంటి గంట సమయంలో 40వ జాతీయ రహదారిపై శిరివెళ్ల మెట్ట వద్ద చోటుచేసుకుంది. మృతులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం షాద్‌నగర్ నియోజకవర్గంలోని మధురాపూర్‌కు చెందిన స్నేహితులు వి. ప్రవీణ్ గౌడ్, బి. ప్రవీణ్‌కుమార్ గౌడ్, చంద్రమోహన్ గౌడ్, అర్జున్‌రెడ్డి.. గత నెల 27వ తేదీన కారులో తిరుమలకు వెళ్లారు. అక్కడ దర్శనం అనంతరం 31వ తేదీ రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. శిరివెళ్ల మెట్ట వద్ద రహదారిపై నిలబడి ఉన్న జేసీబీని వారు ప్రయాణిస్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో వి. ప్రవీణ్ గౌడ్ (25), నందు (23) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్‌ఐ సుధాకరరెడ్డి తమ బృందంతో హుటాహుటిన వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారు. గాయపడిన ప్రవీణ్‌కుమార్‌గౌడ్, చంద్రమోహన్‌గౌడ్, అర్జున్‌రెడ్డిలను చికిత్స నిమిత్తం 108లో నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతి చెందిన ప్రవీణ్‌గౌడ్.. షాద్‌నగర్‌లో మినరల్ వాటర్ వ్యాపారం చేస్తున్నాడు. కారు నడుపుతున్న నందుది కర్ణాటక రాష్ట్రం కాగా.. రంగారెడ్డిజిల్లా బండ్ల గూడెం జాగీర్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు.

బైక్ అదుపు తప్పి...


మృతిచెందిన సత్యనారాయణ

అవుకు: బైక్ అదుపు తప్పడంతో ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. అవుకు శివారులో సోమవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ వెంకట్రామి రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం రొల్లగుంపాడు గ్రామానికి చెందిన సత్యనారాయణ(45)..అవుకు టన్నెల్ నిర్మాణ పనుల్లో ఎలక్ట్రీషన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా.. స్థానిక ఎస్సార్బీసీ(శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్) వద్ద పంది అడ్డంగా వచ్చింది. దీంతో బైక్ అదపు తప్పి కిందపడంతో సత్యనారాయణ తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతినికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

ఇంటికి వెళ్తూ మృత్యువాత..


ఘటనా స్థలంలోనే మృతి చెందిన మల్లికార్జున

ఆళ్లగడ్డ రూరల్: మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్తూ రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. అతివేగంగా వచ్చి కారు ఢీ కొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్‌ఐ రామయ్య తెలిపిన వివరాల మేరకు.. చాగలమర్రి మండలం పెద్దబోధనం గ్రామానికి చెందిన మల్లికార్జున(44) ఆళ్లగడ్డలో ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు చూసుకుని తిరిగి 12 గంటల సమయంలో మోటార్ సైకిల్‌పై ఇంటికి బయలు దేరాడు. జాతీయ రహదారిపై కందుకూరి మెట్ట ఆల్ఫా ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో వెనుక వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు.. ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మల్లికార్జున కింద పడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. డ్రైవర్ పారిపోవడంతో పోలీసులు కారును స్వాధీనం చేసుకొన్నారు. మృతుడి తమ్ముడు రాంగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య రవణమ్మతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

అతివేగానికి ఒకరు బలి

• రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి
• మరో ఇద్దరికి గాయాలు



మృతి చెందిన కమ్మలమ్మ, గాయపడిన యువకులు

మంత్రాలయం రూరల్: అతివేగం..ఓ మహిళ ప్రాణం తీసింది. కల్లుదేవకుంట గ్రామ శివారులో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రాలయం గ్రామానికి చెందిన మంగలి వెంకటస్వామి భార్య కమలమ్మ 45) సోమవారం పొలం పనులకు వెళ్లింది. పనులు ముగిసిన అనంతరం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు రోడ్డుపై ఉన్న ఆటోను ఎక్కేందుకు వస్తోంది. ఇదే సమయంలో మంత్రాలయానికి చెందిన సంజీవరాయుడు కుమారుడు వినోద్, తెలుగు నరసింహులు కుమారుడు రాము ఎమ్మిగనూరు వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తున్నారు. వేగాన్ని అదుపుచేసుకోలేక మోటార్ సైకిల్ కమలమ్మను ఢీకొట్టడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. వినోద్, రాములకు గాయాలవడంతో చికిత్స నిమిత్తం 108 ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాము పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన కంటైనర్

• ఒకరు మృతి.. ముగ్గురికి గాయాలు


మృతి చెందిన రహంతుల్లా


ప్రమాదానికి గురైన బైక్

ఓర్వకల్లు: హుసేనాపురం సమీపంలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో బైక్‌ను కంటైనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. నంద్యాల పట్టణానికిచెందిన రహంతుల్లా(42), భార్య తను ఇద్దరి పిల్లలతో కలిసి(ఎపి21కె8228)నంబర్ గల బైక్‌పై కర్నూలుకు వచ్చాడు. సాయంత్రం స్వస్థలమైన నంద్యాలకు వెళ్తుండగా హుసేనాపురం వద్ద రాజస్థాన్‌కు చెందిన ఆర్‌జె02జివి2057నంబర్‌గల కంటైనర్.. వాహనాన్ని అధిగమించే క్రమంలో ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొంది. ఈ ఘటనలో రహంతుల్లా అక్కడికక్కడే మృతి చెందగా భార్య, ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఏఎస్సై రామిరెడ్డి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి ముగ్గురి పేర్లు తెలియలేదు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రబాబు నాయుడు తెలిపారు.


విషప్రభావంతో రెండు ఎద్దులు మృతి


మృతిచెందిన రెండు ఎద్దులు

ఆస్పరి: మండలంలోని కల్లపరి గ్రామంలో సోమవారం రమేష్ అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు విషప్రభావంతో మృతి చెందాయి. గ్రామానికి చెందిన రామచంద్ర.. తన పొలంలో ఉన్న నీళ్ల ట్యాంకు దగ్గర పశువులు నీళ్లు తాగేందుకు చిన్న గుంత తవ్వాడు. సోమవారం ఉదయం గుంత పక్కనే ఉన్న మిరప పైరుకు క్రిమిసంహారక మందు స్ప్రే చేశాడు. అనంతరం గుంత గట్టుపై స్ప్రే మందు డబ్బా ఉంచి మరచి ఇంటికి వెళ్లాడు. ఆ డబ్బా దొర్లి నీళ్లలో పడింది. ఇది గమనించని రమేష్ ..తన ఎద్దులకు ఆ గుంతలో నీళ్లను తాపడంతో అర గంటలోనే అవి మృతి చెందాయి. ఒకే సారి రూ. 80వేలు విలువ చేసే ఎద్దులు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

• వీడియో కాన్ఫరెన్స్‌లో నూతన డీజీపీ మాల కొండయ్య

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాయలసీమ ఐజీ మహ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపినాథ్‌జట్టి తదితరులు, మాట్లాడుతున్న డీజీపీ మాల కొండయ్య

కర్నూలు: విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ ఎం. మాలకొండయ్య పోలీసు అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం ఏపీ రాజధాని అమరావతిలోని తన కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులతో శాంతి భద్రతలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కు రాయలసీమ ఐజీ షేక్ మహ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపినాథ్‌జట్టి హాజరయ్యారు. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అదేశించారు. రద్దీ ప్రాంతాలు, పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, షాపింగ్‌మాల్స్, మసీదులు, దేవాలయాలు, ప్రార్థన మందిరాల దగ్గర సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులతో సమన్వయం ఏర్పరుచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వకుండా పని చేయలన్నారు. అడిషనల్ ఎస్పీలు షేక్షావలి, ఐ.వెంకటేష్, ఓఎస్‌డీ రవిప్రకాష్, స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ బాబుప్రసాద్, సీఐలు శ్రీనివాసరావు, దివాకరరెడ్డి, రామయ్యనాయుడు, కమ్యూనికేషన్ సీఐ రామాంజనేయులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ప్రాణం తీసిన క్షణికావేశం

కౌతాళం రూరల్: భార్యపై కోపంతో క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఓ నిండు ప్రాణాన్ని తీసింది. మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కౌతాళం ఎస్‌ఐ సుబ్రమణ్యంరెడ్డి తెలిపిన వివరాల మేరకు..ఎరిగేరి గ్రామానికి చెందిన వీరేష్(45), భార్య పూర్ణమ్మతో గొడవపడి ఆదివారం రాత్రి క్షణికావేశంలో ఇంట్లో ఉన్న డీజిల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన భార్య పూర్ణమ్మ భర్తను కాపాడబోయి తాను కూడా గాయపడింది. చుట్టు పక్కల వారు వచ్చి గాయపడిన వీరేష్‌ను ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం తెల్లవారుజామున వీరేష్ మృతి చెందాడు. మృతుడి అన్న అమరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి ముగ్గురు సంతానం ఉన్నారు.



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాలెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తెచ

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి







అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
తులు నింపాలనే లక్ష్యం
ం.

లు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

పాడి-పంట

కర్నూలు (అగ్రికల్చర్): వేసవిలో దోసకాయలకు డిమాండ్ అధికం. అందులో చిన్న దోసకాయల(గెర్కిన్స్)కు ఆదరణ ఎక్కువ. ప్రస్తుతం జిల్లాలో సాగు కూడా పెరిగింది. వీటిలో 90 శాతం నీరుంటుండడంతో వేసవిలో ప్రజలు ఎక్కువగా కొంటారు. ఇప్పటికే దేవనకొండ, గోనెగండ్ల, కోడుమూరు, జూపాడుబంగ్లా తదితర మండలాల్లో సాగు ఎక్కువగా ఉంది. సాగును లాభసాటిగా మార్చుకునే విధానాలపై ఉద్యాన శాఖ ఉప సంచాలకులు, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు(79950 87059) వివరించారు.

చిన్నదోసతో లాభాలు



- జనవరి, ఫిబ్రవరిలో సాగు చేస్తే వేసవిలో దిగుబడి
- ఎగుమతులకు అవకాశం
- సూచించిన పురుగుమందులే వాడాలి
- ఉద్యాన శాఖ డీడీ, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు

ఎగుమతులకు అనువైన ఈ పంటను ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు. వేసవి వస్తున్నందున డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఇప్పటి నుంచి ఫిబ్రవరి, మార్చి నెలల్లో సాగు చేసుకుంటే వేసవి డిమాండ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. పంట కాలం 65 నుంచి 75 రోజులు మాత్రమే. నాటిన 35 నుంచి 40 రోజుల్లో కాపునకు వస్తుంది. కాపు వచ్చినప్పటి నుంచి 30 నుంచి 35 రోజులు ప్రతిరోజు కాయలు కోయాల్సి ఉంటుంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు సగటున 30 నుంచి 50 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చు.

నేలలు...
నీటి పారుదల వసతి కలిగిన సారవంతమైన, చదునైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం. పీహెచ మధ్యస్థంగా ఉండే(6.5 నుంచి 7.5 వరకు) ఉండే భూములు అనువైనవి. నీరు నిలిచే అవకాశం ఉన్న లోతట్టు భూములు, చవుడు నేలలు పనికి రావు. సాగుకు నిర్దేశించిన భూమిని 4–5 సార్లు గుల్ల బారేటట్లు దున్నుకొని విత్తడానికి అనువైన స్థితి తీసుకురావాలి.

సాగుకు సబ్సిడీ..
హెక్టారులో సాగుచేయడానికి అవసరమైన ట్రెల్లీస్(ఊతం) ఏర్పాటు చేసుకునేందుకు, మల్చింగ్‌కు సబ్సిడీ ఇస్తున్నాం. డ్రిప్‌ను ఏపీఎంఐపీ ద్వారా పెట్టుకోవచ్చు. ఎస్సీ,ఎస్టీలకు 100 శాతం, 10 ఎకరాల్లోపు భూము లున్న రైతులకు 90శాతం సబ్సిడీపై సూక్ష్మ సేద్య సదుపాయం కల్పిస్తున్నాం.

అనువైన రకాలు, ఎరువులు..
జిల్లాకు అన్ని రకాల హైబ్రిడ్ రకాలు కూడా వేసుకోవచ్చు. ఎకరాకు 8 నుంచి 10 టన్నులు బాగా మాగిన పశువుల ఎరువును వేసి భూమిలో పూర్తిగా కలియదున్నాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ (ఎస్ఎస్‌పి)ను వేసుకొని సాలుకు, సాలుకు మధ్య నాలుగు అడుగుల దూరం ఉండేటట్లు బోదెలు వేసుకోవాలి. విత్తనం నాటుటకు ముందుగా బోదెల్లో ఎకరాకు 100 కిలోల డై ఆమ్మోనియం సల్ఫేటు(డీఏపి) 50 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 40 కిలోల మెగ్నీషియం సల్ఫేటు వేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి 10 కిలోలు, 50 కిలోల వేప పిండితో కలిపి పొలం అంతా కలియదున్నితే మొక్కలకు కాయ కుళ్లు తెగులు ఆశించదు.

విత్తనం నాటే పద్ధతి..
విత్తనానికి మధ్య 13 నుంచి 15 సెం.మీ.దూరంలో, సెం.మీ.లోతులో బోదెకు ఎరువు వేసిన దిక్కులో శుద్ధి చేసిన విత్తనాలను నాటుకోవాలి. విత్తనాన్ని మరీ లోతులో నాటుకుంటే మొలకశాతం దెబ్బతింటుంది. ఎకరాకు దాదాపు 600 నుంచి 700 గ్రాముల విత్తనం అవసరమవుతుంది.

నీటి పారుదల... పంటకు నీరు తక్కువైనా, ఎక్కువైనా నష్టమే. డ్రిప్ పద్ధతిలో నీరు అందించడం శ్రేయస్కరం. అవకాశం లేకపోతే నీటిని కాల్వల ద్వారా ఇవ్వాలి. వాతావరణాన్ని, భూమిని బట్టి వారానికి 3 నుంచి 4 తడులు ఇవ్వాలి. వేసవిలో ప్రతిరోజు ఇవ్వాలి. కాయలు తెంపే సమయంలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి.

మొక్కలకు ఊతం ఏర్పాటు... పంట నాటిన 15 నుంచి 20 రోజుల్లోపు ఏడు అడుగుల పొడవు కర్రలను ప్రతి 10 నుంచి 12 అడుగులకు ఒకటి చొప్పున బోదెల మీద నాటుకుని తీగలను పురికోసల సాయంతో మొక్కలకు ఊతం ఏర్పాటు చేసి పైకి పాకించాలి. ఇలా చేస్తే గాలి, వెలుతురుతో పాటు కాయలకు బురద అంటుకోదు.

సస్యరక్షణ..
- పురుగు మందులను సాయంత్రం వేళల్లో నాలుగు గంటల తర్వాత పిచికారీ చేయాలి.
- రసం పీల్చే పురుగుల నివారణకు డిసిస్ 1–5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా ఎసిఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి చేసుకోవాలి.
- కాయతొలుచు పురుగు నివారణకు లానెట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి
- బూజు తెగులు నివారణకు రిడోమిల్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు నివారణకు కాలిక్సిన్ 0.75 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి
- వేరుకుళ్లు, పండుకుళ్లు, కాండంకుళ్లు తెగులు నివారణకు బావిస్టిన్ ఒక ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

శ్రీమఠంలో తమిళనాడు మంత్రి



రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చిన మంత్రి, మాజీ మంత్రి

మంత్రాలయం రూరల్: రాఘవేంద్రస్వామి దర్శనార్థం తమిళనాడు మాజీ మంత్రి చిన్నయ్య, గృహ నిర్మాణ శాఖ మంత్రి రాధాకృష్ణ సోమవారం మంత్రాలయం చేరుకున్నారు. వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, అసిస్టెంట్ పీఆర్వో వ్యాసరాజాచార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవతమంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూలబృందావనంను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మంత్రులకు పీఠాధిపతి సుభుధేంద్రతీర్థులు శేషవస్త్రం, స్వామి వారి మెమెంటో, ఫలమంత్రాక్షితలిచ్చి ఆశీర్వాదించారు.

చనిపోయింది...అయితే ఏంటి!

- పులిదాడిలో ఒంగోలు జాతి ఆవు మృతి
- వెంకటేశ్వర పశుపరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఉషశ్రీ నిర్లక్ష్య సమాధానం
- చర్యలు తీసుకుంటామన్న వీసీ



మృతి చెందిన ఆవు

ఎంసీ ఫారం(మహానంది): నల్లమల అడవిలోని ఉసిరిక వనం, బావి సమీపంలో పులిదాడిలో శ్రీ వెంకటేశ్వర పశు పరిశోధనా స్థానంలోని 1181వ నంబరు గల ఒంగోలు జాతి ఆవు మృతి చెందిన విషయం ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనపై పాత్రికేయులు వివరాల కోసం స్థానిక వెంకటేశ్వర పశు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఉషశ్రీని ఫోన్‌లో వివరణ కోరారు. అందుకు ఆమె.. ఆవు చనిపోయింది.. అంతే.. దాని నంబర్ తెలియదు..చూడాలి.. అయినా చనిపోయిన దాని గురించి పేపర్లో రాస్తే మీకు లాభమేంటి.. మీకు చెప్పాల్సిన అవసరం లేదు అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. వారం రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చా అని మళ్లీ అడుగగా.. మీరే వెళ్లి చూసుకోండి.. అయినా మీరేమైనా శాస్త్రవేత్తలా అన్ని వివరాలు చెప్పడానికి తెలియనప్పుడు ఎందుకు మాట్లాడాలి. అంటూ దురుసుగా మాట్లాడడంతో విలేకరులు అవాక్కయ్యారు. అయితే ఆవుల సంరక్షణను పరిశీలించాల్సిన ఆమె చనిపోయిన ఆవు వివరాలు తెలియకపోగా నిర్లక్ష్యంగా సమాధానమివ్వడం చూస్తే ఆవుల సంరక్షణపై ఆమె శ్రద్ధ ఏపాటిదో చెబుతోంది. ఉషశ్రీ నిర్లక్ష్య సమాధానాన్ని విలేకరులు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వీసీ హరిబాబు, డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ రాఘవరావుల దృష్టికి తీసుకెళ్లగా అలా సమాధానం ఇవ్వడం తప్పేనని, సంబంధిత అధికారిణితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ధ్యానంతో ఆరోగ్యం



ధ్యాన శిక్షణలో పాల్గొన్న సుభాష్ పత్రీజీ

కర్నూలు(హాస్పిటల్): ప్రతి రోజు ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యం ప్రాప్తిస్తుందని పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు సుభాష్ పత్రీజీ చెప్పారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎస్వీ కాంప్లెక్స్‌లోని పిరమిడ్ ధ్యాన కేంద్రంలో నిర్వహించిన ధ్యాన శిక్షణ తరగుతులలో ఆయన మాట్లాడారు. ధ్యానం ఉపయోగాల గురించి ఆయన వివరించారు. బాల్యం నుంచి ధ్యానం చేయించడం వల్ల వారిలో మాన సిక పరిపక్వత పెరిగి వృద్ధిలోకి వస్తుందని తెలిపారు.

దుష్పరిపాలనకు చరమగీతం పాడదాం

- వైఎస్సార్‌సీపీలో చేరిన పలు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు



పార్టీలో చేరిన కార్యకర్తలతో గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ: ఎన్నికల సందర్భంగా అమలు సాధ్యం కాని హామీలిచ్చి తీరా అధికారంలోకి అమలు చేయని చంద్రబాబు ప్రభుత్వానికి, దష్పరిపాలనకు చమరగీతం పాడుదామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత గంగుల బిజేంద్రారెడ్డి(నాని) పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముత్తలూరు, జింబలదిన్నె, బాచ్చాపురం గ్రామాలకు చెందిన చెందిన శంకర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, నంద్యాల గోపాల్‌రెడ్డి, పెద్ద ఈశ్వరయ్య, మేకల పెద్దఓబులేసు, అన్నం లోకేష్‌రెడ్డి, చంద్రగిరి ఓబులరెడ్డి, చిన్నమదార్, నాగేంద్రనాథరెడ్డి, గోపాల్‌రెడ్డి, నడిపి మద్దిలేటిరెడ్డి, హుసేన్ తదితరులను నాని పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పలచాని బాలిరెడ్డి, గజ్జల రాఘవేంద్రారెడ్డి ఉన్నారు.

విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి



ఐజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయునులు

ఎమ్మిగనూరు రూరల్: విద్యాభివృద్ధితోనే దేశాబివృద్ధి సాధ్యమవుతుందని రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మాచాని సోమప్ప జెడ్పీ బాలికల పాఠశాల, ఉర్దూ పాఠశాలలను సందర్శించారు. ముందుగా ఐజీకి బాలికల పాఠశాల హెచ్ఎం గౌసీయాబేగం, ఉపాధ్యాయునులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలల మైదానంలో ఎర్రమట్టి వేయించారు. ఐజీ శ్రమదానం చేయటంతో డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు. ఐజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు పట్టదల ఎక్కువగా ఉంటుందన్నారు. ఇంటి పరిసరాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో పాఠశాలలను శుభ్రంగా ఉంచుకుందామని చెప్పారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, రమేష్, డీఎస్పీ అంకినీడు ప్రసాద్, సీఐ ప్రసాద్, పట్టణ,రూరల్, ట్రాఫిక్, నందవరం ఎస్ఐలు హరిప్రసాద్, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, జగన్‌మోహన్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

కర్నూలు (ఓల్డ్‌సిటీ): భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఆధ్వర్యంలో ఈనెల 2, 3, 4, 5, 6 తేదీల్లో జిల్లాలోని ప్రముఖ కేంద్రాలలో మెగా మేళా నిర్వహించనున్నట్లు జీఎం పి. శామ్యూల్‌జాన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని వీఆర్‌సీఎల్ ఎక్స్ఛేంజ్, గవర్నమెంట్ ప్రెస్ పక్కన టీఆర్‌ఏ సెక్షన్, సీక్యాంప్, జెడ్పీ కార్యాలయ ఆవరణం, కలెక్టరేట్ వద్ద నిర్వహించే శిబిరాల్లో వినియోగదారులకు ఉచితంగా సిమ్‌లు అందజేస్తామని పేర్కొన్నారు. సంవత్సర కాలపరిమితి కలిగిన రూ.153 ప్రీపెయిడ్ ప్లాన్‌లో 103 టాక్‌టైమ్ లభిస్తుందని, దీనికి బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కు 15 పైసలు, ఇతర నెట్‌వర్క్‌లకు 40 పైసల చొప్పున టారిఫ్ వర్తిస్తుందన్నారు. ఇరవై ఎనిమిది రోజుల కాలపరిమితితో కూడిన రూ.186 ప్లాన్ ద్వారా 5 జీబీ డాటాతో పాటు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్‌కాల్ ఉంటుందన్నారు. అలాగే అన్ని నెట్‌వర్క్‌లకు 84 రోజుల వాయిస్ కాల్స్‌తో పాటు రోజుకు 1జీబీ డాటాను రూ.429కు అందజేస్తున్నామని, ఈ పథకం ఏపీ, తెలంగాణాల్లో వర్తిసుందని, రోమింగ్ వర్తించాలంటే రూ. 485 అవుతుందని పేర్కొన్నారు.

ఏడాదికే పైప్‌లైన్‌కు లీకేజీ



కేసీలోని అవుట్‌లైన్ రంధ్రాలకు వెల్డింగ్ చేస్తున్న దృశ్యం



పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీతో మట్టి తొలగిపోయి రంధ్రం ఏర్పడిన దృశ్యం

పగిడ్యాల: ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల్లో నాణ్యత కొరవడడం, అసంపూర్తిగా పనులు చేయడంతో నీటి విడుదలలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇటీవల జలవనరుల శాఖ ఎస్ఈ నాగరాజు మూడు నెలల పాటు కేసీకి నీటిని సరఫరా చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారని సమాచారం. ఋఆదివారం రెండు పంప్‌ల ద్వారా కేసీ కాలువకు శ్రీశైలం బ్యాక్‌వాటర్‌ను లిఫ్ట్ చేసేందుకు మోటార్లను ప్రారంభించిన కొన్ని గంటలకే పైప్‌లైన్ లీకేజీ ఏర్పడింది. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో లీకేజీ పైప్‌లైన్‌కు రెండోసారి వెల్డింగ్ చేసే పనుల్లో కారి్మకులు నిమగ్నమయ్యారు. అలాగే కేసీలోని అవుట్‌లైన్ రంధ్రాలపై కూడా కడ్డీలను అమర్చి వెల్డింగ్ చేయడంతో మోటార్లలో సాంకేతిక లోపాలు తలెత్తాయనే విమర్శలున్నాయి. ఈ విషయమై కాంట్రాక్టర్ సిబ్బందిని ప్రశ్నించగా మోటార్లలో సాంకేతిక లోపం తలెత్తలేదని అవుట్‌లైన్ రంధ్రాలకు ఇనుప కడ్డీలను వెల్డింగ్ చేయిస్తున్నామని పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీకి కూడా వెల్డింగ్ చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు.

మౌజన్ హంతకులను శిక్షించాలి



గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న ఆవాజ్ కమిటీ నాయకులు

కల్లూరు (రూరల్): రాజమండ్రి లాలాపేటలోని నూరాని మసీద్ మౌజన్ ఫారూఖ్‌ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆవాజ్ కమిటీ నగర కార్యదర్శి పి.ఎక్బాల్ హుసేన్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. మసీదులో నిద్రపోతున్న వ్యక్తిని హత్య చేయడం, పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని తగులబెట్టారంటే వాటికి కొన్ని సంఘాలే కారణమని ఆరోపించారు. సీఎం చంద్రబాబు హత్యను ఖండించకపోవడాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు రక్షణ కల్పించాలని, మసీద్ మౌజన్ ఫారూఖ్‌ను హత్య చేసిన దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ధర్నాలో ఆవాజ్ కమిటీ నగర అధ్యక్షుడు ఇస్మాయిల్, నగర నాయకులు షరీఫ్, అబ్దుల్లా, ఖాజాపాషా, చోటుబాయి, సీపీఎం కర్నూలు అర్బన్ కార్యదర్శి రాజశేఖర్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు మద్దతు పలికారు.

హత్యకు నిరసనగా నేడు ర్యాలీ

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మౌజన్ హత్యను నిరసిస్తూ మంగళవారం చేపట్టే ముస్లింల ర్యాలీని అన్ని మతాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సేవాస్తంభ్ జిల్లా అధ్యక్షుడు రోషన్‌అలీ, సీనియర్ ఉపాధ్యక్షుడు రిటైర్డు తహసీల్దార్ అజయ్ కుమార్, సీనియర్ ప్రధాన కార్యదర్శి షఫివుల్లా, కేంద్ర ఈసీఈ మెంబర్ డి.పి.సోమన్న సోమవారం సంయుక్త ప్రకటనలో కోరారు.

జాతీయస్థాయిలోనూ రాణించండి

- అథ్లెటిక్స్ క్రీడాకారులకు డీఎస్‌డీఓ పిలుపు

కర్నూలు (టౌన్): డిసెంబర్ 28 నుంచి 30 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ అథ్లెటిక్స్ తరహాలోనే కేరళలోని తిరువనంతపురంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలని డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్, వ్యక్తిగత చాంపియన్‌షిప్ సాధించిన జిల్లా క్రీడాకారులు మనోజ్‌కుమార్ (బంగారు పతకం 1500 మీటర్లు), పవన్ (400 మీటర్లు)ను సోమవారం స్పోర్ట్సు అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో అభినందించారు. ఇదే స్ఫూర్తిగా జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు.



క్రీడాకారులను అభినందిస్తున్న డీఎస్‌డీఓ

దళితులకు పరామర్శ



దళితులతో మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

రుద్రవరం(ఆళ్లగడ్డ): మండలంలోని నక్కలదిన్నె గ్రామాన్ని కేవీపీఎస్ (కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి) నాయకులు, దళితసమాఖ్య, మాలమహానాడు, ఎమార్పీఎస్ నాయకులు సోమవారం సందర్శించారు. గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో దళితులను నేటికీ అంటరానివారిగా చూస్తున్నారని ఆరోపించారు. పనులు చేసేందుకు నిరాకరించినందుకు గ్రామ బహిష్కరణ చేయడం అమానుషమన్నారు. దళితులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సమాఖ్య నాయకులు ఎంవీ నరసింహులు, గుర్రప్ప, మాలమహానాడు చంటి ఓబయ్య , సీపీఐ నాయకుడు భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంబరం

- నగరంలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు
- ప్రత్యేక ఆకర్షణగా పూలమొక్కల అందజేత
- పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎస్పీ పిలుపు



పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరిస్తున్న డీఈఓ



పూలమొక అందజేస్తున్న జన విజ్ఞాన వేదిక నాయకులు





జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టీసీ హుసేన్‌సాహెబ్, ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం నాయకులు

కర్నూలు(కల్చరల్)/సిటీ:

నగరంలో నూతన సంవత్సర ఆనందం వెల్లివిరిసింది. విద్యార్థులు వారి టీచర్లకు, ఉద్యోగులు తమ సహో ద్యోగులు, పై అధికారులకు పూలబొకేలు, వివిధ రకాల మొక్కలు అందజేసి గ్రీటింగ్స్ చెప్పారు.

టీజీవీ కళాక్షేత్రంలో....

టీజీవీ కళాక్షేత్రంలో కార్యవర్గ సభ్యులు మహమ్మ ద్మియా, ఇనాయతుల్లా, బాలవెంకటేశ్వర్లు, ఎన్‌డీ క్రిష్ట ఫర్, ఈశ్వరయ్య, వన్నెం బలరాం, శ్రీనివాసరెడ్డి తది తరులు లలిత కళాసమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాల లతో సత్కరించారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ ప్రధానంగా యువ తరాన్ని సాంఘిక, పౌరాణిక నాటకాల వైపు ప్రోత్సాహిద్దామని తెలిపారు.

బొకేలు వద్దు... మొక్కలే ముద్దు

కల్లూరు (రూరల్): ప్రాణం లేని బొకేలు వద్దు... ప్రాణవాయువు ఇచ్చే మొక్కలే ముద్దు అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి సురేష్, జాతీయ పర్యావరణ కన్వీనర్, జేవీవీ పర్యావరణవేత్త సి.యాగంటీశ్వ రప్ప అన్నారు. నూతన సంవత్సరాన్ని పుర స్కరించుకుని సోమవారం కలెక్టరేట్ ఎదుట జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మొక్కలు విక్రయిం చారు. వినూత్నరీతిలో జేవీవీ నాయకులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎస్.సత్యనారా యణ, జేసీ ప్రసన్న వెంకటేష్ అభినందించారు.

పెద్దాసుపత్రిలో



ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములుతో పాటు వివిధ విభాగాల హెచ్‌వోడీలు, వైద్యులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ పరిపాలనా విభాగం ఉద్యోగుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ కేక్ కట్ చేశారు. ఆయనకు ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహులు,

నూతన వేడుకలకు డీఎంహెచ్‌ఓ దూరం

నూతన సంవత్సర వేడుకలకు డీఎంహెచ్‌వో డాక్టర్ వై. నరసింహులు దూరంగా ఉన్నారు. ఈ మేరకు కార్యాలయానికి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, పీహె చ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, ఇతర ఉద్యోగులు, కార్యా లయ సిబ్బంది పనులు మానుకుని వచ్చి శుభా కాంక్షలు చెప్పవద్దని రెండు రోజుల క్రితం ఆదే శాలు జారీ చేశారు.

డీఈఓకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకుని డీఈఓ తాహెరాసుల్తానాకు ఉపా ధ్యాయ సంఘాలు, ఆఫీస్ స్టాఫ్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానో పాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓంకార్ యాదవ్, శ్రీనివా సులు, బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు భాస్కర్ యాదవ్, తదితరులు ఆమెను కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం డీఈఓ పీఆర్ టీయూ, ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వి.కరుణానిధి మూర్తి, జి.హృదయరాజు పాల్గొ న్నారు.

– ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర క్యాలెండ ర్‌ను రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ , ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యా పకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు.

కర్నూలు(అర్బన్): పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ ఆవిష్క రించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ బీఆర్ ఈశ్వర్, డిప్యూటీ సీఈఓ డి ప్రతాపరెడ్డి, ఏఓ టీ భాస్కర్‌నాయుడు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి. దస్తగి రిబాబు, పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత : ఎస్పీ



కర్నూలు: నూతన సంవత్సరంలో మొక్కలతో శుభాకాం క్షలు తెలిపి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం సామా జిక బాధ్యత అని ఎస్పీ గోపీనాథ్‌జట్టి అన్నారు. జిల్లా నలు మూలల నుంచి పోలీసు అధికారులు సోమవారం ఉదయం ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి రావడంతో కమాండ్ కంట్రోల్ సెంటర్, ఎస్పీ కార్యాలయం కిట కిట లాడింది. జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, మున్సిపల్ కమిష నర్ హరినాథరెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ప్రాంతీయ అధికారి శివకోటి బాబురావు, అడిషనల్ఎ స్పీలు షేక్షావలి, ఐ.వెంకటేష్, ఓఎస్‌డీ.రవిప్రకాష్, హోంగార్డు కమాండెంట్ చంద్రమౌళి, డీఎస్పీలు బాబు ప్రసాద్, ఖాదర్‌బాషా, వెంకటాద్రి, రియాజ్‌బాషా, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరాములు, కర్నూలు సీఐ పద్మావతి, మహిళా పీఎస్ డీఎస్పీ వెంకటాద్రి, షీటీమ్స్ ఇన్‌చార్జ్ ఎస్ఐ విజయలక్ష్మి, ఏపీఎస్‌పీ రెండవ పటాలం ఇన్‌చార్జ్ కమాండెంట్ షేక్ అబ్దుల్‌ఖాదర్, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ఎం.బాషా, సీఐలు మహేశ్వరరెడ్డి, డేగల ప్రభాకర్, ఆర్ఐ.రంగముని, పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దామోదరరెడ్డి, పోలీసు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు రఘురాముడు, జిల్లాలోని పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు వైఎస్సార్ సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హాఫీజ్‌ఖాన్, నాయకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, మద్దయ్యలతో ఎస్పీని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కర్నూలు (టౌన్): జిల్లా మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవ త్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఆవిష్కరించారు. సోమవా రం..ఆ సంఘం నేతలు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఫౌండర్, చైర్మన్ సయ్యద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి షంషుద్దీన్, ఉద్యోగుల సంక్షేమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జి. అబ్దుల్‌హమీద్, జిల్లా ప్రధానకార్యదర్శి రియాజ్ బాషా పాల్గొన్నారు.

సంకల్‌బాగ్‌లోని టీజీ నివాసంలో సోమవారం రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తైక్వాండో క్యాలెండర్‌ను (2018) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి సి. రామాంజనేయులు, సీని యర్ తైక్వాండో శిక్షకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీఎస్ఐ చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు, (ఇన్‌సెట్లో) ఆశీర్వదిస్తున్న బిషప్ పూల ఆంథోని, సందేశం ఇస్తున్న పాస్టర్ ప్రభాకర్

హ్యాపీ న్యూ ఇయర్



పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెల్పుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కాంగ్రెస్ పార్టీకి త్వరలో పూర్వ వైభవం రానుందని కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం రివర్‌వ్యూ కాలనీలోని తన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో ఆయన నివాసం కిక్కిరిసిపోయింది. అభిమానులు భారీ పూలమాలలతో సత్కరించారు.



రాజ్యసభ సభ్యుడు టీజీని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కమిషనర్

కర్నూలు (టౌన్): రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌కు ఆయన నివాసంలో మున్సిపల్ కమిషనర్ హరినాథ రెడ్డి, అదనపు కమిషనర్ రమణారెడ్డి కలిసి పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలి పారు.

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- నూతన సంవత్సర వేడుకల్లో హాఫీజ్ ఖాన్



కేకు కట్ చేస్తున్న హాఫీజ్‌ఖాన్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ఈ కొత్త సంవత్సరంలో ప్రజల కష్టాలు తొలగి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వైఎస్ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హాఫీజ్ ఖాన్ అన్నారు. సోమవారం న్యూ ఇయర్ వేడుకలను టీజే షాపింగ్ మాల్‌లోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, ఎస్సీసెల్ కార్యదర్శి సి.హెచ్.మద్దయ్య, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ.రహ్మాన్, సంయుక్త కార్యదర్శి బి.జహీర్‌అ హ్మద్‌ఖాన్, బీసీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.కె.రాజశేఖర్, నాయకులు సలోమి, నజీర్‌అహ్మద్ ఖాన్, శేషుబాబు, రాఘవేం ద్రరెడ్డి, హరినాథ్‌రెడ్డి, బోదేపాడు భాస్కర్‌రెడ్డి, ఆదిమోహన్‌రెడ్డి, శ్రీని వాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, మహమ్మద్ తౌఫిక్, సుహేల్‌బా బ, సురేశ్, మాలిక్, ఫైజాన్, సఫియా ఖాతూన్, మంగమ్మ, ఉమాబాయి, అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

కర్నూలు (ఓల్డ్‌సిటీ): స్థానిక కళావెంకట్రావ్ భవనంలో నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీసీ అధ్యక్షుడు పి. లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ ఆకెపోగు న్ వెంకటస్వామి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ బుచ్చిబాబు, డీసీసీ ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, అశోకరత్నం, వై.వి.రమణ, ఖలీల్‌బా షా, ప్రధాన కార్యదర్శులు తిప్పన్న, పెద్దారెడ్డి, పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ స్వగృహంలో..

కర్నూలు (అర్బన్): నూతన వేడుకలను జిల్లా పరిషత్ అధికా రులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం జెడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ స్వగృహంలో కేక్‌కట్ చేసి సంబ రాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో తదితరులు పాల్గొన్నారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.

ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.

ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'స్వాతంత్ర్యపు జెండా' గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. 'జారిన గుండె' పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతి శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. 'ఒరులేయని యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్' ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు 'పోతన చరిత్రం' 'రైతుబిడ్డ' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. 'గువ్వల చెన్న శతకం' పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. 'సుభాషిత రత్నావళి' శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. 'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..' అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన 'శిల్పి' పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. 'పత్రికొకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..' అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. 'సభారంజక శతకం' ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. 'మిత్ర సాహస్రి' శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. 'చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..' ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన 'హద్దులు-హద్దులు' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. 'మానవుడే నా సంగీతం- మనుష్యుడే నా సంగీతం' అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ 'చైతన్య స్రవంతి పద్ధతి'ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. 'గులాబీ అత్తరు' కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. 'ప్రకృతి ఒడిలో' పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. 'సందేశం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. 'కూలి నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. 'ఎందుకు పారేస్తా నాన్నా!' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. 'కళింగ కథానికలు' సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. 'ప్రకటన' పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు 'అమృతం కురిసిన రాత్రి' 'సుశీల పెళ్లి' వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. 'ఆలోచనం' పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. 'కరపత్రం' పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. 'రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంగ పరోత్తుంగ' అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. 'రామదాసు'గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. 'గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?' అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. 'ఆడిన మాట' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయం' 'రసాభరణం' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. 'స్వభాష' పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన 'సారంగ ధర', 'సాక్షి' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే 'క్లాట్ – 2018' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.


వివరాలు..

- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.


కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి రంగులు వేయండి










ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!

FIND 2 identical dogs



శ్రీశైలంలో నూతన సందడి

- ఆంగ్ల సంవత్సరాది భక్తులతో కిక్కిరిసిన క్షేత్రం
- స్వామివారి సేవలో లక్షకుపైగా భక్తజనం



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ మూర్తులు



వైభవంగా సాగుతున్న గ్రామోత్సవం

శ్రీశైలం: ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం శ్రీశైల క్షేత్రం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. జనవరి 1న వేకువజామునే శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను దర్శించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆదివారం రాత్రికే వేలసంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకున్నారు. ఆంధ్రా, తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. లక్షమందికిపైగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఉంటారని అధికారుల అంచన. భక్తుల రద్దీ కారణంగా ఈఓ భరత్‌గుప్త ఆలయపూజా వేళల్లో మార్పులు చేశారు. వేకువజామున 2.30గంటలకు మంగళవాయిద్యాలు, 3 గంటలకు సుప్రభాతం, 3.30కి మహామంగళహారతి అనంతరం దర్శన ఆర్జితసేవలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

బ్రేక్ దర్శనాలు, హారతి టిక్కెట్లు రద్దు..

ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని భావించిన ఈఓ .. ఆర్జిత సేవల్లో కొన్నింటిని నిలుపుదల చేశారు. వేకువజామున స్వామి అమ్మవార్ల సుప్రభాత, మహామంగళహారతి సేవలు రద్దు చేశారు. వీఐపీ బ్రేక్‌దర్శన టిక్కెట్లను కూడా రద్దు చేసి భక్తులందరికీ త్వరిత గతిన మల్లన్న దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నారు. సామూహిక అభిషేకాలు, గర్భాలయ అభిషేక టిక్కెట్లను కూడా నిలుపుదల చేసి భక్తులందరికీ సర్వదర్శన భాగ్యం కల్పించారు.

నేడు మల్లన్న ఉత్తర ద్వార దర్శనం..

శ్రీమల్లికార్జునస్వామి జన్మ నక్షత్రం ఆరుద్రను పురస్కరించుకుని మంగళవారం ఉదయం శ్రీశైల మల్లన్న.. ఉత్తర ద్వారంలో భక్తులను కటాక్షించనున్నారు.మాసోత్సవాల్లో భాగంగా ప్రతినెలలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మల్లన్నకు విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజు మల్లికార్జునుడు భ్రామరితో కలిసి భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనం ఇస్తారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11 మంది ఋత్విక్కులు శాస్త్రోక్తంగా స్వామివారికు మహాన్యాసపూర్వక లింగోద్భవ కాల అభిషేకం నిర్వహిస్తారు. తర్వాత వేకువజామున ప్రాతఃకాల మహామంగళహారతి సేవలు ఏకాంతంగా జరిపి నంది వాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం నిర్వహిస్తారు.

మహానందిలో..



మహానంది: మహానంది క్షేత్రం కూడా సోమవారం ఆంగ్ల సంవత్సరాది భక్తులతో కళకళలాడింది. వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకు నామమాత్రంగా ఉన్న భక్తుల రద్దీ ఆ తర్వాత పెరిగింది. ఆంధ్ర, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలిరావడంతో ఆలయంతోపాటు పరిసరాలు, క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని సోమవారం నిర్విరామ దర్శన భాగ్యం కల్పించారు. వేకువజాము నుంచి ప్రారంభమైన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వారి దర్శనం రాత్రి ఏకాంతసేవ వరకు నిర్విరామంగా కొనసాగింది. శీఘ్రదర్శన భక్తులకు సైతం రెండు గంటల నిరీక్షణ తప్పలేదు.

రేపు అంధుల జిల్లాస్థాయి క్రీడా పోటీలు

కర్నూలు(అర్బన్): లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి సందర్భంగా ఈ నెల 3వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల, బీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానాల్లో అంధులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు భాస్కర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే 4వ తేదీ ఉదయం 10 గంటలకు బి. క్యాంప్‌లోని జాతీయ అంధుల సమాఖ్య, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ, జాతీయ అంధుల సమాఖ్య ఆధ్వర్యంలో బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. అంధ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 3, 4 తేదీల్లో ఓడీ సౌకర్యం ఉందని, వీరంతా తమ అధికారులకు తెలియజేసి బ్రెయిలీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలు, ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

జిల్లా జడ్జీలకు అవార్డుల పంట



సమావేశంలో మాట్లాడుతున్న మూడవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహమ్మద్

నంద్యాలవ్యవసాయం: కేసుల పరిష్కారంలో కచ్చితత్వం, వేగవంతానికి గాను నంద్యాల జిల్లా జడ్జీలకు నాలుగు అవార్డులు లభించాయి. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని కేసులతోపాటు కొత్త కేసులకు సత్వర పరిష్కారం చూపుతున్న మూడవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహమ్మద్‌కు ఒకటి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావుకు రెండు, లోక్ అదాలత్‌కు ఒకటి ప్రకారం అవార్డులు వచ్చాయి. ఈ మేరకు జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి అవార్డులు, ప్రశంస పత్రాలు అందజేశారని మూడవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. రాష్ట్రస్థాయి జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో జిల్లాకు సంబంధించి నంద్యాల కోర్టులోనే ఎక్కువ కేసులు పరిష్కారమయ్యాయని, ఇందులో సీనియర్ న్యాయవాదుల కృషి ఎంతగానో ఉందన్నారు. కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బాబాఫక్రుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లె స్వామిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, హుసేన్‌బాషా, తాతిరెడ్డి తులసిరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, వివేకానందరెడ్డి, గాలి అమర్‌నాథరెడ్డిపాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు..

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లె స్వామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మూడవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహ్మద్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బాబాఫక్రుద్దీన్, సీనియర్ న్యాయవాదులు సుబ్బారావు, ఇసుకపల్లె గురుమూర్తయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. న్యాయవాదులు రమేష్ బాబు, రామచంద్రారెడ్డి, రామమనోహర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయినికి శ్రీశైల అర్చక బృందం

- నేడే పయనం
- ఈఓ భరత్ గుప్త వెల్లడి



ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయం

శ్రీశైలం: ఆధ్యాత్మిక ప్రచారంలో భాగంగా ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం ఉజ్జయిని మహాకాళేశ్వర్ దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 5న ప్రారంభమవుతున్న 'శివ ఉత్సవ్'కు శ్రీశైలం నుంచి అర్చక బృందం మంగళవారం బయలుదేరుతున్నట్లు ఈఓ భరత్‌గుప్త తెలిపారు. ఉజ్జయినిలో ఈ నెల 5 నుంచి 3 రోజుల పాటు 'శివ ఉత్సవ్' నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల కోసం 12 జ్యోతిర్లింగ క్షేత్రాల నుంచి అర్చకులు, వేదపండితులు చేరుకోనున్నారు. ఇందులో భాగంగా శ్రీశైలం నుంచి ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి నేతృత్వంలో స్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అర్చకులు, పర్యవేక్షకులు డిప్యుటేషన్‌పై వెళ్తున్నారు. వీరు గురువారం అక్కడికి చేరుకుంటారు. అక్కడ శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం తరపున చర్చావేదిక నిర్వహిస్తారు. అలాగే శ్రీశైలం విశిష్టత, పూజాది కార్యక్రమాలు, స్వామిఅమ్మవార కైంకర్యలు తదితర అంశాలపై వివరిస్తారు.

వెళుతోంది వీరే..

ఏఈఓ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్ల ప్రధానార్చకులు పీఠం మల్లయ్య స్వామి, మార్కండేయ శాస్త్రి, శ్రీశైలప్రభ సంపాదకులు అనిల్ కుమార్, పర్యవేక్షకులు ఉమేష్, దేవస్థానం వేదపండితులు జగన్నాథ శర్మ, పవన్‌కుమార్ శర్మ, ఫణికృష్ణ కశ్యప్, స్వామివార్ల ముఖ్య అర్చకులు ఎం.శ్రీశైలం, అర్చకులు పవన్‌కుమార్ శర్మ తదితరులు ఉజ్జయినికి వెళ్తున్నారు.



కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు




'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం





జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి